వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 22, జులై, 2023 16 పేజీలు



## బూత్‌లెవల్ అధికారులదే కీలక పాత్ర కలెక్టర్



16లో.. పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

# ఉప్పొంగుతున్న వాగులు



మత్తడిపోస్తూ ఉరుకలు వేస్తున్న బయ్యారం పెద్దచెరువు

నిలిచిపోయిన రాకపోకలు

కనులవిందుగా జలపాతాలు

2 లో..



ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్:

గతరనాలుగు రోజులుగా కురుస్తున్న బారి వర్షాలు వాగులు పొంగి ప్రవహిస్తుండగా జిల్లాలోని బయ్యారం పెద్దచెరువు అలుగు పోస్తూ ఉరుకలు వేస్తుంది. ఈ బారివర్షాలకు ఏజెన్సీలోని కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయినవి. బయ్యారం పెద్దచెరువు 16అడుగులకే మత్తడిపోయగా ఎడతెరిపిలేని వానలకు పందిపంపుల వాగు, మసివాగుల నుండి పెద్దఎత్తున చెరువులోకి నీరు చేరడంతో 20అడుగుల ఎత్తుతో అలుగుపోస్తుంది. మున్నేరు వాగు కూడా ఉధృతంగా ప్రవహిస్తుంది బయ్యారం మండలంలోని చింతోనిగుంపు మెట్టతిమ్మాపురం మధ్యలో ఉన్న వట్టెవాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయినవి.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి



డిఎంహెచ్‌వో అప్పయ్య 2లో..

వెంకటాపురం(నూగూరు), ప్రభాతవార్త:

మండల పరిధిలోని సీతారాంపురంలో వాంతులు,విరేచనలతో బాబురావు అనే వ్యక్తి మృతి చెందిన వార్తల పట్ల జిల్లా వైద్య యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించి గ్రామస్తులకు వైద్యం అందించేందుకుగాను జిల్లా వైద్యధికారి తమ బృందంలో శుక్రవారం నాడు కష్టతరమైన వాగును దాటి గ్రామస్తులకు వైద్యం అందించారు జ్వరపీడితుల రక్తనమూనలు సేకరించారు. గ్రామస్తులకు మందులను పంపిణీ చేశారు.




## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలి



హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

16లో..

ప్రభాతవార్త- హన్మకొండ:

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు. శుక్రవారం బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషాతో కలిసి హనుమకొండ పరిధిలోని వడ్డెపెల్లిలోని ఔట్‌ప్లో ఏరియా, రెసిడెన్సిస్కూల్(సమ్మయ్యనగర్) సమీపంలో గల బ్రిడ్జ్ వద్ద

## సామాన్యులకు సమన్యాయం జరగాలి



తప్పుడు కేసులు నమోదు చేస్తే కఠిన చర్యలు

న్యాయ విచారణ పారదర్శకంగా ఉండాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్

16లో..





# ఉప్పొంగుతున్న వాగులు





గుర్తించిన వాగుల వైపుగా ప్రజలను పోకుండా అధికారులతో అప్రమత్తం చేశారు.

(మొదటి పేజీ తరువాయి..)

గతంలో ఈ వాగు దాటుతూ ఓ యువకుడు మృతి చెందిన విషయం విధితమే. జిల్లాలోని పాండవుల గుట్ట పైనుండి జాలువారుతున్న జలపాతాలు కనులవిందు చేస్తుంది. అలానే బీముని పాదం జలపాతం చింతోని గుంపువద్ద ఉన్న జలపాదం వద్దకు ప్రజలు వెళ్లి చూస్తున్నారు. ఈసారి కరువు అనుకున్న రైతులకు ఈ బారివర్షాలు బరోసా ఇవ్వడంతో విద్యుత్తు మోటర్లకింద సాగుచేస్తున్న రైతులు నాట్లు వేస్తున్నారు. ఎడతెరిపిలేని వర్షాలవల్ల ఎలాంటి నష్టం జరగకుండా జిల్లా కలెక్టర్ ముందస్తుగానే ఆయా మండలాల అధికారులను అప్రమత్తం చెయ్యడంతో అందరు మండల కేంద్రాలలోనే తిష్టవేసి ఉన్నారు. ఇంకా ఒకటి రెండు రోజులు అధిక వర్షాలు ఉండటంతో కలెక్టర్ నిరంతం జిల్లాకేంద్రంలోనే ఉంటూ అధికారులకు పలు సూచనలు చేస్తున్నారు. ప్రమాదంగా





# నకీలి మవోయిస్టులు అరెస్ట్

**వెంకటాపురం(నూగూరు),ప్రభాతవార్త:**

మవోయిస్టులతో పేరుతో నగదు వసూళ్ళకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను శుక్రవారంనాడు పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలీసులు వాహనా తనిఖీ చేస్తున్న సమయంలో ముగ్గురు వ్యక్తులు తరసపడడంతో వారు అనుమానస్పద బ్యాగ్‌తో కనిపించగా వారు పోలీస్లను చూసి పారిపోయే ప్రయాత్నం చేయగా వెంబడించి పట్టుకున్నాం అని వారిని పంచుల సహాయంతో విచారించగా వారు తాటి సురేష్,ముఉండా మంగులు, గోట రాజేష్‌లుగా తెలింది అని వారు మవోయిస్టుల పేరుతో కోంతకాలంగా వసూళ్ళకు పాల్పడుతున్నాం అని ఇసుక కాంట్రాక్టర్ల వద్ద నుండి నగదు వసూళ్ళు చేసినట్లు అంగీకరించారు అన్నారు వీరి వద్ద నుండి పదివేల నగదు,రెండు బోమ్మ తుపాకులు, మూడు చరవాణిలు స్వాదీనం చేసుకున్నం అని వీరిని రిమాండ్‌కి తరలిస్తున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో సిఐ కాగితోజు శివప్రసాద్,కోప్పుల తిరుపతిరావు,ఎఎస్సై పురుషోత్తం పాల్గోన్నారు.




## ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**గార్ల, జులై 21 ప్రభాతవార్త:**

గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గత16 రోజులుగా కుటుంబాలకు దూరంగా ఉంటు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోవడంలేదని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మొద్దునిద్రవీడి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

సిఐటియు మండల కమిటి ఆద్వర్యంలో గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం జీపికార్మకులు, సిఐటియు నాయకులు ద్విచక్రవాహనాలపై మండల కేంద్రంలోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు 16రోజులుగా సమ్మెబాటపట్టిన ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేదని ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్యం వీడనాడి కార్మికుల నాయకులను చర్చలకు అహ్వానించి కార్మికుల న్యాయబద్దమైన కోర్కెలను తీర్చాలని డిమాండ్ చేశారు.

ఈకార్యక్రమంలో గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ రాష్ట్రసహాయ కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి, సంఘం మండల అద్యక్షులు పిడమర్తి దాసు, ప్రధానకార్యదర్శి దస్తగిరి, శ్రీనివాస్, నరేష్, కిషన్, వీరస్వామి, బాలకృష్ణ, ప్రేమ్‌కుమార్, నిఖిల్, ప్రభాకర్, భద్రు, తదితరులున్నారు.

## వర్షాల భారిన నుండి రక్షణగా వాన జాబుల పంపిణి



**ఖానాపురం, జులై 21, ప్రభాతవార్త**

భారీగా కురుస్తున్న వర్షాలతో పొలాల్లో పనిచేసే మహిళలకు రక్షణగా ఉండుందుకు గాను మండలంలోని దబ్బీర్‌పేట 8వ వార్డు మెంబర్ దనసరి సురేష్ వానజాబులు పంపిణి చేశారు. ఈ సంవత్సరం పడుతున్న భారీ వర్షాల్లో పంట పొలాల్లో పనిచేస్తున్న మహిళా కూలీలకు రక్షణ కల్పించించేందుకు గాను జాబుల పంపిణి చేయడం జరిగిందన్నారు. రోజు వారి పనిచేసే కూలీలకు ప్రభుత్వం నుండి ఇలాంటి సహాయాలు అందించి, ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని అన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి



(మొదటి పేజీ తరువాయి..)

ఈసందర్భంగా అయన గ్రామస్తులతో మాట్లాడుతూ వర్షకాలం కావడంతో పరిసరాలు శుభ్రత పాటించాలని మంచినీటి వినిమోగం చేసే ముందు వేడిచేసిన నీళ్ళను త్రాగేవిధంగా చూసుకోవలని దోమలు ప్రభలకుండా ఇంటి పరొసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా జగ్రత్తలు పాటించాలన్నారు అనంతరం మృతి చెందిన బాబురావు కుటుంబాన్ని అయన పరామర్శించారు కుటుంబానికి అయన ఆర్దికసాయం అందజేశారు శుభ్రతతోనే వ్యాదులను దూరం చేయవచ్చు అని దాని విషయంలో అజగ్రత్త పాటించవద్దు అని సూచించారు ఈకార్యక్రమంలో జెడ్‌పిటీసి పాయం రమణ,సర్పంచ్ రాధ,ఎంపిటీసి భిక్షవతి,వైద్యధికారులు రుక్మాకర్,భవ్యశ్రీ,సిహెచ్‌వో దుర్గారావు,రాఘవులు,రాంబాబు తదితరులు పాల్గోన్నారు.

## అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళరాదు

### నిరంతరం విద్యాసేవలు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి


### పోలీస్, రెవెన్యూ, విద్యుత్ అధికారులు అలెర్ట్‌గా ఉండాలి

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

గతవారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి ఉప్పొంగి ప్రవహిస్తున్నందున మండల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో సమ్మక్క సాగరం వద్ద గోదావరి ఉదృతంగా ఉందని మత్స్యకారులు చేపలవేటకు వెళ్లొదని అన్నారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో సమ్మక్క సాగరం వద్ద గోదావరి ఉదృతంగా ఉందని మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొదని అన్నారు. బ్యారేట్ వద్ద రాత్రి సమయంలో పూర్తిస్థాయిలో రక్షణ చర్యలు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు పలు సూచనలు చేశారు. ఏజెన్సీ ప్రాంతం అయినటువంటి కన్నాయిగూడెంలో వరదలతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని అన్నారు. అల్పపీడన ప్రభావంతో రాగల నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లాలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని, నిరంతరం కంట్రోల్ రూంతో కలిసి పనిచేయాలని మండల అధికార యంత్రాంగాన్ని ఆదేశించడం జరిగింది. లోతత్తు ప్రాంతాలను గుర్తించి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందని, నిరంతరం బ్లీచింగుతో శానిటేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. మేడిగడ్డ బ్యారేజ్ నుంచి ఎంతరేట్లు వరద ప్రవాహం వస్తుందో ఇంద్రావతి నది రెండురేట్లు వరద వస్తుందని అధికారులు జడ్పీ చైర్మన్‌కు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతుబంధు ములుగు జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవింద్‌నాయక్, జిల్లా కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సుగ్గుల సమ్మయ్య, ఉపాధ్యక్షులు చిలుముల రాంబాబు, ప్రధాన కార్యదర్శి పూజారి సత్యనారాయణ, బుట్టాయిగూడెం సర్పంచ్ కావిరి పద్మ, చిన్ని కృష్ణ, లక్ష్మీపురం సర్పంచ్ ఉమామమహేశ్వరి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మావూరి వెంకటయ్య, ఏటూరునాగారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గడదాసు సునీల్, మండల అధికారులు ఎంపీడీఓ ఫణిచంద్ర, ఎంపీఓ రామకృష్ణ, తహసిల్దార్ మహమ్మద్ సలీం, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గణేష్ పాల్గొన్నారు.



## వర్షానికి కూలిన ఇల్లు



ఐనవోలు, జులై 21, ప్రభాతవార్త

రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి మండలంలోని నందనం గ్రామానికి చెందిన బండపల్లి సరోజన ఇల్లు కూలింది. ఆ సమయంలో ఆమె ఇంట్లో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో ఇంట్లోని నిత్యావసర సరుకులు తడిశాయి. పేద మహిళలైన ఆమెకు ఉన్న ఇల్లు కూలి పోవడంతో నివాసం ఉండడానికి కష్టతరంగా మారింది. ప్రభుత్వం స్పందించి ఆమెకు కొత్త ఇల్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేష్‌గౌడ్, గ్రామస్తులు కోరారు.

## ఫోక్సో కేసులో నిందితునికి 5ఏళ్లుజైలు శిక్ష

మరిపెడ, జూలై 21, ప్రభాతవార్త

ఫోక్సో కేసులో నిందితునికి 5సంవత్సరాల జైలుశిక్షతోపాటు, రూ. 9వేలు జరిమానా విధించినట్లు ఎస్సై పవన్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022సంవత్సరంలో మరిపెడ ప్రభుత్వ బాలికల పాఠశాల నుండి బాలికను అపహరించిన నర్సింహులపేట మండలం పడమటిగూడెం గ్రామానికి చెందిన హెచ్. పవన్‌కుమార్‌కు మరిపెడ పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామన్నారు. మహబూబాబాద్ కోర్టు డ్యూటీ అధికారి డి. పవన్‌కుమార్ పూర్తిస్థాయిలో విచారణ జరిపిన అనంతరం జిల్లా సెషన్స్ జడ్జి నిందితునికి 5సంవత్సరాలు జైలుశిక్ష, 9వేలు జరిమానా విధించారని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మహబూబాబాద్, జూలై 21, ప్రభాతవార్త

వ ఋ న్నిస పా లి టి పరిధిలోని జమాండ్లపల్లికి చెందిన బి. రాంబాబు(38) శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఎస్సై కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రాంబాబు ఉదయమే రోడ్డుపై నడుస్తుండగా పెద్దగూడూరు గ్రామానికి చెందిన రవి ద్విచక్ర వాహనంపై అతివేగంగా వచ్చి ఢీకొట్టగా రాంబాబు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి బార్య లక్ష్మి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బాధ్యున్ని అదుపులోకి తీసుకొని కేసునమోదు చేసి మృతున్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు రూరల్ ఎస్సై తెలిపారు.

## విద్యార్థి పోరుగర్జన జీపు జాత జెండా ఊపి ప్రారంభించిన రాజేందర్

ములుగు, జూలై 21, ప్రభాతవార్త :

ఎస్‌ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి పోరుగర్జన జీపు జాతా ములుగు జిల్లా జాకారంలో ప్రారంభమైంది. ఈ జీపు జాతను ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు రత్నం రాజేందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై 15 రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు ఇంటర్ కళాశాలల విద్యార్థులకు పుస్తకాలు పూర్తిస్థాయి లో రాలేదని అన్నారు. మెస్ కాస్మొటిక్ చార్జీలు పెరిగిన ధరల కనుగుణంగా పెంచాలని, 33 రూపాయల తో మూడు పూటల భోజనం ఎలా పెడతారని ఆయన డిమాండ్ ప్రశ్నించారు. ఫిబ్రవరి నెల నుండి ఇప్పటి వరకు మెస్ బిల్లులు విడుదల చేయలేదని ఆయన ఆవేదన చెందారు. అదే విధంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు, యూనిఫాంలు ఇప్పటి వరకు కొన్ని చోట్ల పంపిణీ చేయలేదని తెలిపారు. ఎంఈఓ, డీఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, టీచర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు జీవన్, శివ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంజీవ, ప్రవీణ, ఉపాధ్యక్షులు కలవల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## లక్నవరం చెరువు 25 అడుగులు దాటిన నీటిమట్టం



గోవిందరావుపేట ప్రభాతవార్త:

లక్నవరం చెరువు శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు నీటిమట్టం 25 అడుగులు దాటి ఉందని, నీటి పారుదల శాఖ ఏఈ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. చెరువులోనికి వచ్చే వరద ప్రవహం ఉధృతంగా ఉందని, శనివారం ఉదయానికి మరో ఫీట్ నీటిమట్టం పెరగవచ్చు అని అభిప్రాయాన్ని ఆయన వెల్లడించారు.

## కలెక్టర్ సమావేశం ఉన్నా పట్టింపు లేదు



మంగపేట జూలై 21, ప్రభాతవార్త

మంగపేట మండల కేంద్రంలో ఉన్న ఎంపీడిఓ కార్యాలయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. జిల్లా కలెక్టర్ సమావేశం ఉన్నా వారికి లెక్క లేదు. కలెక్టర్ సమావేశం ఎంపీడిఓ కార్యాలయంలోని సమావేశపు హాల్‌లో మావేశం ఉంది కలెక్టర్ అక్కడి నుండి చూస్తే వర్షపు నీరు నిలిచి స్విమ్మింగ్ పూల్‌లా కనిపిస్తుంది. వర్షా కాలం ప్రారంభమైంది వర్షపు నీరు నిలవకుండా చూడాలి అని గ్రామాల్లో తిరిగి చెప్పే అధికారులు ఉదయం లేస్తే కళ్ళ ముందే నీళ్ళు కనిపిస్తున్నాయి వాటిని తొలగించ లేని అధికారులు గ్రామాల్లో ఏవిధంగా పనులు చేస్తారో అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పైఅధికారుల వస్తున్నారు అంటే ఇక్కడి అధికారులు చేసే హడావిడి అంతా ఇంతా కాదు కానీ వారు వచ్చే ప్రదేశాల్లో ఎక్కడి వర్షపు నీరు అక్కడే కనిపిస్తుంది. ఇచ్చిన అధికారులు కూడా ఇది ఏమిటని అడగ కుండా వెళ్ళుతున్నారు. ఎంపీడిఓ కార్యాలయం మధ్యలో వర్షపు నీరు కార్యాలయానికి పెనుముప్పుగా మారింది. గోడల్లోకి నీళ్ళు వెళ్ళి శిదిలావస్థకు చేరు ప్రమాధం ఉందని మండల ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## ప్రజా ప్రతినిధులు రామకృష్ణను ఆదర్శంగా తీసుకోవాలి



గోవిందరావుపేట ప్రభాతవార్త:

మండలంలో ఇటీవల గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె కారణంగా పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేసేపనిలో భాగంగా గోవిందరావుపేటకు చెందిన సామాజిక కార్యకర్త తుమ్మల రామకృష్ణ సేవలు అద్భుతం అని, అలాగే ఇతని ఆదర్శంగా తీసుకొని మండలంలోని ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు పనిచేస్తే, ప్రస్తుతం సమ్మె తరుణంలో పారిశుధ్య సమస్య ఉండదని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వం నిర్వహించే స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఫోటోల కోసం పోటీలు పడి పనిచేసే రాజకీయ నాయకులకు పని చేయాల్సిన అసలైన స్వచ్ఛభారత్ సేవలకు సరైన సమయం ఇదేనని, దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మద్యమత్తులో మహిళ గొంతు కోశాడు



బయ్యారం జులై 21 ప్రభాతవార్త :

మండలంలోని ఇర్సులాపురంలో ఓ యువకుడు మహిళగొంతు కోశాడు. శుక్రవారం ఇర్సులాపురం గ్రామంలో అదేగ్రామానికి చెందిన అంద్రాల రాంబాబు .గండెలఅర్జున్‌లు ఘర్షణ పడి కొట్టుకున్నారు. ట్రాక్టర్‌ను తమ పొలం లోకి పోనివ్వక పోవడంతో ఈ ఇద్దరిమద్య ఘర్షణ చోటు చేసుకుంది. ఘర్ణణ తర్వాత ఎవ్వరిఇంటికి వారు వెళ్లారు కాని రాంబాబు ఇంకా అరన్జున్‌పై కక్ష పెంచుకుని మద్యమత్తులో ఇంటి నుండి కత్తిని తీసుకుని అర్జున్ ఇంటికి పొయాడు కాని అ సమయంలో అర్జున్ ఇంటి వెనకాల ఉండటంతో ఇంటిముందున్న అర్జున్ తల్లిగొంతును కత్తితో కోసి అటునుండి పరారైయ్యాడు. అర్జున్ తల్లి అయిన కలమ్మను 108 ద్వారా వెంటనే జిల్లాకేంద్రంలోని జనరల్ అస్పత్రికి తరలలించి చికిత్సకొనసాగిస్తున్నారు. ఇంకా పరిస్థితి విషమయంగానే ఉందని వైద్యులు తెలిపారు .బయ్యారంఎస్ఐ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటాలి

-లక్ష్మీదేవిపేట సర్పంచ్ గట్టు కుమారస్వామి

వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:

ప్రతి ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటుకోవాలని లక్ష్మీదేవిపేట సర్పంచ్ గట్టుకుమార్ స్వామి పేర్కొన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామ శివారులో గల తుమ్మలకుంట ట్యాంకుబండ్ కట్టపై లక్ష్మీదేవ పేట సర్పంచ్ గట్టు కుమారస్వామి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమారస్వామి ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ దుర్గప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్లు కేతిరి రాధిక, నల్లవెల్లి భాస్కర్, ఉపాధి కూలీలు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## భారీ వర్షాలకు ఇళ్లు ధ్వంసమైన బాధితులకు పరామర్శ

నర్సంపేట, జులై 21, ప్రభాతవార్త



పట్టణంలోని సర్వాపురం 4, 5, 16 వార్డుల పరిధిలో రెండు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు కూలిన, మునిగిన గృహాలను బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ సందర్శించి వారిని పరామర్శించి ప్రస్తుత ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట స్థానిక కౌన్సిలర్స్ శీలం రాంబాబు, వేల్పుగొండ రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి వేణమద్దల శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, మాజీ కౌన్సిలర్ పట్టణ ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, నాయకులు శీలం సత్యనారాయణ, స్థానికులు మున్సిపల్ సిబ్బంది, వాటర్ సప్లే శ్రీనివాస్, బిల్ కలెక్టర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి మృతిపట్ల నాయకుల సంతాపం



చెన్నారావుపేట, జులై 21, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో వృద్ధురాలి మృతిపట్ల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు సభ్యురాలు దొంతి యాదమ్మ(90) శుక్రవారం ఉదయం అకస్మాత్తుగా మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డిలు అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, జున్నుతుల మహేందర్‌రెడ్డి, రాసమల్ల సతీష్, గట్ల రాంబాబు, ఎండి. అయూంలున్నారు.

## విద్యుద్ఘాతంతో గొర్రె మృతి

నల్లబెల్లి, జులై 21, ప్రభాతవార్త



నాగరాజుపల్లిలో పిండికొమురయ్య గొర్లను మేపడానికి వెళ్తుండగా గొర్రెకు ట్రాన్స్‌ఫర్మర్ ఎర్త్ వైర్ తగిలి చనిపోవడం జరిగింది. దాని విలువ దాదాపుగా 12000 ఉంటుందని కావున ప్రభుత్వం నుండి అతనికి నష్టపరిహారం అందేలా చూస్తామని సర్పంచ్ శ్రీదేవి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారిని పిలిపించి ట్రాన్స్‌ఫర్మర్ దగ్గర ఎలాంటి ప్రమాదాలు జరగకుండా దాని చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

## జీపీ కార్మిక వ్యవస్థను పర్మినెంట్ చేయాలి

-ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్



దుగ్గొండి, జులై 21, ప్రభాతవార్త

జీపీ కార్మిక వ్యవస్థను పర్మినెంట్ చేయాలని, జీపీ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గత 15 రోజుల నుండి దీక్షలు చేస్తూ 16వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఎంసిపిఐయు డివిజన్ పార్టీ దుగ్గొండి మండల కేంద్రంలో చేస్తున్న దీక్షలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికులు వారి సమస్యల పరిష్కారం కోరుతూ దీక్షలకు దిగడం రాష్ట్ర ప్రభుత్వం దిగజారుడుతడానికి నిద్శనమని, ఈ దీక్షలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని, వెంటనే వీరి సమస్యలను పరిష్కరించి పర్మినెంట్ చేయాలని పార్టీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ బాబురావు, సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య, పార్టీ మండల సహాయ కార్యదర్శి ఎల్లబోయిన రాజు, దుగ్గొండి మండల గీత కార్మిక సంఘం నాయకులు దొనికెల మాధవులు, డివిజన్ నాయకులు బత్తిని కుమారస్వామి, గీసపాక కొమురయ్య, పేరబోయిన ఐలోని తదితరులు పాల్గొన్నారు.

# పొంగి పొర్లుతున్న వాగులు



**-మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు**

**మహముత్తారం, జూలై 21, ప్రభాతవార్త**

మండలంలోని కోనంపేట చెరువు మత్తడి పడడంతో పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఉన్నవాగు భారవీ వర్షాలకు పొంగి పోర్లింది, దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. ముందస్తుగా మహహుత్తారం(అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి వాగుల వద్ద గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లను రోడ్డుకు ఇరువైపుల పెట్టి సూచికలను ఏర్పాటు చేశారు. కాగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో కేజీబీవి పాఠశాలకు చెందిన బోధనేతర సిబ్బందితో పాటె మరొకరి ప్రాణాలు కూడా వాగులో కొట్టుకుపోయిపన నేపథ్యంలో స్థానికులు గమనించి చర్యలు చేపట్టి వారిని గమ్యం చేకూర్చిన సంఘటన చోటుచేసుకుంది. ఈనేపథ్యంలో స్థానిక ప్రజాప్రతనిధులు, అధికారులు పలువురికి తగు సూచనలు చేశారు.




## 16వ రోజుకు చేరుకున్న జీపి కార్మికుల సమ్మె

**కాటారం, జూలై 21, ప్రభాతవార్త**



కాటారం మండలకేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారంకు 16వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా సమస్యలను పరిష్కరించాలంటూ చెవులో పువ్వు పెట్టు కొరి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు చిట్యాల శశికుమార్, దోమల శ్రీనివాస్, మెండల మల్లేష్, ఇనుగాల కొండయ్యచ మండల నాయకులు పప్పుల లక్ష్మీనారాయణ, ఆత్కూరి రవితో పాటు కార్మికులు, మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను తొలగింపజేసిన ప్రయివేటు కార్మికులు

**కాటారం, జూలై 21, ప్రభాతవార్త**



కాటారం మండలకేంద్రంలోని వ్యాపార కూడలిలలో పేరుకుపోయిన చెత్తచెదరాన్ని పంచాయతీ కార్యదర్శి షఫీర్‌ఖాన్ ఆధ్వర్యంలో చెత్తను తొలగింపజేశారు. గత 16రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడుతున్న కానీ ప్రభుతకవ వైఖరీలో ఏమాత్రం ఛలనం లేకపోవడంతో తమ నిరసనలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో కాటారం గ్రామ పంచాయతీ కార్యదర్శి షఫీర్‌ఖాన్, ప్రయివేటు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌కు చేరిన మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు



**ఏటూర్‌నాగారం, జూలై 21, ప్రభాతవార్త:**

ఏటూర్‌నాగారం మండల బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. అక్బర్ పాషా కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరడం జరిగింది. ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క అక్బర్‌పాషాకు పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే 24 గంటల ఉచిత విద్యుత్, ఏకకాలంలో రైతులకు రూ. 2 లక్షల రుణ మాఫీ, భూమి ఉన్న ప్రతి రైతుకు ఎకరాకు రూ. 15 వేలు, కౌలు రైతుకు రూ. 15 వేలు, భూమి లేని ఉపాధి హామీ రైతులకు రూ 12 వేలు, రైతు మద్దతు ధర, ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని, పంట నష్టపోయిన రైతులకు తక్షణ నష్ట పరిహారం అందించే విధంగా కాంగ్రెస్ బరోషా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ సల్ అధ్యక్షులు ఆయూబ్ ఖాన్, కన్నాయిగూడెం జెడ్పిటీసీ నామకరణ్ చంద్‌గాంధీ, కన్నాయిగూడెం మండల అ ధ్యక్షులు ఎండి. అప్షర్ పాషా, పాలడుగు వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పిచైర్మన్‌కు వినతిపత్రం అందజేసిన జీపీ కార్మికులు



**ఏటూర్‌నాగారం, జూలై 21, ప్రభాతవార్త:**

తమ న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించేలా కృషి చేయాలని మండల గ్రామ పంచాయతీ ఉద్యోగ జేఏసి అధ్యక్షులు రాజు, జిల్లా నాయకులు సర్వ వెంకయ్య ల ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు ములుగు జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జూలై 6 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం జీవో 51 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జివో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, కారోబార్‌లు, బిల్లు కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీ కార్మికులు చాలీచాలనీ వేతనాలతో జీవనం గడుపుతున్నామని ఆవేధన వ్యక్తం చేశారు.వెంటనే ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, మినాజ్, వెంకటేశ్వర్లు, సమ్మక్క, పద్మ, భూలక్ష్మీ, బాబు, కళ్యాణ్, మండలంలోని 12గ్రామ పంచాయతీల పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

**పరకాల, జులై 21, ప్రభాతవార్త**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లోనే చట్టబధ్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ నాయకత్వంలో ఆగస్టు రెండో వారంలో జరగబోయే ఛలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభ బహిరంగ సభకు మాదిగ ఉపకులాల విద్యార్థులు లక్షలాది మంది పాల్గొని విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ, రాష్ట్ర కార్యదర్శి పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఏకు శంకర్‌మాదిగలు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని అమరధామంలో మండల అధ్యక్షులు కోగిల ప్రేమ్‌మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొచ్చు తిరుపతి, ఏకు శంకర్‌లు మాట్లాడుతూ మాదిగల చిరాకాల ఆకాంక్ష ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే చట్టబద్దత కల్పిస్తామని బిజెపి హామి ఇచ్చి నేటికి 9 సంవత్సరాలు గడుస్తున్నా నిర్లక్ష్యం చేస్తూ మాదిగ జజాతిని మోసం చేస్తుందన్నారు.

## వసతి గృహాల్లో వసతులు కరువు



**వెంకటాపురం (నూగూరు), జూలై 21,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని బీసి బాలుర వసతి గృహము సమస్యల వలయంగా మారింది ఒక పక్క ఎడ తెరిపిలేకుండా వర్షాలు కురుస్తుండడంతో తెలంగాణ ప్రభుత్వం విద్యాసంస్దలకు సెలవులు కూడా ప్రకటించింది. దీందో వసతిగృహాల్లో విద్యార్దులు అక్కడే ఉండిపోయారు. ప్రభుత్వాలు విద్యార్దుల సంక్షేమానికి అంత ఖర్చు పెడుతున్నం ఇంత ఖర్చు పెడుతున్నం అని ఊదరగొట్టడంమే తప్పా క్షేత్రస్దాయికి వచ్చే సరికి అవి ఏం కనిపించడంలేదు దానికి నిలువుటద్దం మండల కేంద్రంలోని బీసి బాలుర వసతి గృహం ఇక్కడ వసతి పోందే విద్యార్దులకు సమస్యవలయంలో కోట్టుమిట్టుడాతున్నారు కనీసం వాడుకోవాడికి నీరు లేక ఇక్కట్లకు గురి అవుతున్నారు.స్నానపు గదులు లేక పోగా స్నానాలు చేయడానికి కూడా నీటిని విద్యార్దులు బయటనుండి తెచ్చుకుంటున్నారు ఈ పనులు అన్ని చేసుకోని సకాలంలో పాఠశాలకు వెళ్ళలేక పోతున్నాం అని కోంతమంది మోయలేకపోతే తామే నీటికోసం సాయం అందిచాల్సి వస్తుంది అని విద్యార్దులు తెలిపారు.ఇవి అంత చూస్తుంటే హాస్టల్ నిర్వహణ పట్ల ఇక్కడ నిర్వహించేవారికి,పర్యవేక్షించాల్సిన అధికారులకి ఎంత చిత్తశుద్ది ఉంది అనేది సృష్టం అవుతుంది.

**మోటర్ మరమత్తు చేయించాలని మొర:**

రోజువారి కార్యకలపాలకు నీటికోసం ఇబ్బందులకు గురి అవుతున్నం అని నీటిని తెచ్చుకోని వాడుకోవాలంటే ఇబ్బందులు ఎరుదోంటున్నాం అని త్వరితగతిన మోటర్ బాగుచేసి ఇక్కడ విద్యార్దులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడలని వారు కోరుకుంటున్నారు.లేందంటే అవసరాల నిమిత్తం బయటనుండి నీరు తెచ్చుకోవడం చిన్న తరగతులు వాళ్ళకి సాద్యం కావట్లేదు అని అలాగే వంట చేయలన్న నీటికోసం ఇక్కట్లు తప్పట్లేదు అని మోటర్‌ని వినియోగంలోకి తెచ్చి వసతిగృహంలో మంచినీటి ఇబ్బంది లేకుండా చేయలని విద్యార్దులు కోరుకుంటున్నారు.

**అందుబాటులో లేని వార్డెన్:**

నీటికోసం విద్యార్దులు ఇబ్బందులు ఎదుర్కోని బయట నుండి నీటిని మొసుకోస్తు వారి అవసరాలు తీర్చుకుంటుంటే వారికి సంరక్షణగా ఉండాల్సి సంరక్షకుడు అందుబాటులేక పోవడం విశేషం.ఉదయాన్నే నీటి కోసం బయటకి వచ్చిన విద్యారులు ప్రభాతవార్త ప్రతినిధి కంట పడడంతో విషయంపై ఆరా తీయగా మాకు మాకు అవసరాలకోసం నీరు అందుబాటులో లేదని మోటర్ మరమత్తుకి గురి అయతే బాగుచేయలేదు అని తమ అవసరాల నిమిత్తం బయటనుండి నీటిని తెచ్చుకుంటున్నట్లు విద్యార్దులు తెలిపారు మీవార్డెన్ ఏం చేస్తున్నారు ఉన్నారా అని వారిని ఆరా తీయగా రెండురోజుల నుండి అందుబాటులో లేరని వారు పేర్కోన్నారు.ఇప్పటికైన ఉన్నతిధికారులు స్పందించి ఇక్కగ వసతిగృహంలో ఉంటున్న విద్యార్దులకు మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసి విద్యార్దులకు ఇబ్బంందులు లేకుండా చేయాలని కోరుకుంటున్నారు.

## కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్మికుల సమ్మె



**చెన్నారావుపేట, జులై 21, ప్రభాతవార్త**

పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన సమ్మె విజయవంతంగా కొనసాగుతుంది. పెండింగ్‌లో ఉన్న సమస్యలు న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి పదహారవ రోజుకు చేరుకుంది. ఓ పక్క వర్షం కురుస్తున్నప్పటికి కార్మికులు సమ్మెలో కూర్చొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిమాండ్లు సాధించుకునేంత వరకు సమ్మె కొనసాగిస్తున్నామన్నారు. ఎన్నిక ఇబ్బందులు ఆటంకాలు కల్పించినా సమ్మెను మరింత ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్, మండల పార్టీ అద్యక్షులు కంచ దూడయ్య, ప్రధాన కార్యదర్శి గర్నెపెల్లి రాజు, పాషా, ప్రభాకర్, ఉపేందర్, వినయ్, శ్రీను, రమేష్, ఉపేందర్, పూల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో హింసాకాండకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**-చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్**

**మల్హార్‌రావు, జూలై 21, ప్రభాతవార్త**

మణిపూర్‌లో గత ఎనిమిది వారాలుగా అడ్డే అదుపు లేకుండా కొనసాగుతున్న జాతుల హింస పరాకష్టకు చేరిందని, సహ చట్టం జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం మండలకేంద్రంలో మాట్లాడారు. గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై లైంగికదాడికి పాల్పడి, ఇద్దరిని దారుణంగా హత్య చేయడాన్ని సహచట్టం రక్షణ వేదిక తీవ్రంగా ఖండించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా అల్లర్లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె ఆగదు

**పర్వతగిరి, జులై 21, ప్రభాతవార్త**



గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేరేవరకు సమ్మె విరమించేది లేదని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పొడేటి దయాకర్ అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పర్వతగిరి మండల కేంద్రంలో ఎంపిడివో కార్యాలయం వద్ద నిరవదిక సమ్మె 16వ రోజుకు చేరింది. ఈ సమ్మెను ఉద్దేశించి దయాకర్ మాట్లాడుతూ 16 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రబుత్వం ఇంత వరకు తమ సమస్యలను పట్టించుకోవట్లేదని గ్రామ పంచాయతీ ఉద్యోగులు గత 40 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో నిత్యం పారిశుద్ధ్య పనులు మంచినీటి సరఫరా తదితర అనేక పనులలో గ్రామాలను ఉంచుతూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవ చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ మండల గౌరవ అద్యక్షులు దొమ్మటి వెంకన్న, అధ్యక్షులు నగరకంటి రామ్‌చందర్, ఉపాధ్యక్షులు వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ వెంకన్న, గజ్జల మౌనిక, కొయ్యల ప్రభాకర్, గడ్డం లక్ష్మణ్, రజినిబాబు, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# వర్షం కురిస్తే చాలు నదులను తలపిస్తున్న ఓరుగల్లు నగర వీదులు

**ప్రభాతవార్త- హన్మకొండ:**
గత నాలుగు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలకు ఓరుగల్లు నగరం తడిచి ముద్దయింది. చినుకు పడితే చాలు ఓరుగల్లు నగరమంతా చిత్తడిగా మారి అపరిశుభ్రానికి కేరాఫ్‌గా మారుతోంది. ప్రతి వర్షాకాలంలో కురుస్తున్న వర్షాలకు నాలాలు ఉప్పొంగడం, వర్షపు నీటితో పాటు డ్రైనేజి నీరు రోడ్లపైకి రావడం శరామామూలైంది. ప్రభుత్వ అధికారుల అలసత్వం, ప్రజాప్రతినిధులు నగరానికి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో వర్షాకాలంలో రోడ్లపైకి నీళ్ల ప్రవహించి వాహనదారులు నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలాలపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించడంలో వరంగల్ కార్పొరేషన్ కూడా అధికారులు విఫలమయ్యారనే విమర్శలు ఓరుగల్లు నగరంలో వెల్లువెత్తుతున్నాయి. కోట్ల రూపాయలతో నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఓ వైపు అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు చెబుతున్నప్పటికి ఆచరణలో మాత్రం సాధ్యం కావడం లేదన్న విమర్శలు, తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. గతంలో భారీ వర్షాలు వరదలు రావడం వలన ఓరుగల్లు నగరం ముంపుకు గురైన సందర్భంగా రాష్ట్ర పురాపాలక ఐటి శాఖ మంత్రి కేటిరామారావు నగర పర్యటనకు వచ్చిన సందర్భంగా అస్థవ్యస్థంగా ఉన్న డ్రైనేజిని మెరుగు పర్చడంతో పాటు అండర్ డ్రైనేజి నిర్మాణాన్ని చేపడుతామని మరోసారి ఓరుగల్లు నగరం ముంపుకు గురికాకుండా చూస్తామని నాలాలపై అక్రమంగా నిర్మిచుకున్న ఇండ్లను వెంటనే తొలగించాలని అటు అధికారులను ఇటు స్థానిక ఎమ్మెల్యేలను ఆదేశించిన విషయం విధీతమే. కాగా మంత్రి హామీలను అటు అధికారులు, ఇటు స్థానిక



ఎమ్మెల్యేలు నిలబెట్టుకోలేదన్న విమర్శలు సర్వత్రా వినవస్తున్నాయి. గతంలో లాగా భారీ వర్షాలు కురిస్తే తమ పరిస్థితి ఏమిటని నగరంలోని వరద ముంపు ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నరు. చొరవ చూపి వరద ముంపు ప్రాంతాలను గుర్తించి రోడ్ల మీదకి వరద నీరు డ్రైనేజి నీరు రాకుండా చర్యలు చేపట్టాలని నగర ప్రజలు వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి ఆలోచనకు ప్రతిరూపమే కాళోజి కళాక్షేత్రం

**ప్రభాతవార్త- హన్మకొండ:**
ముఖ్యమంత్రి ఆలోచనకు ప్రతి రూపమే కాళోజి కళాక్షేత్రం అని కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్ అన్నారు. శుక్రవారం నాడే కలెక్టరేట్ మిని కాన్ఫరెన్స్ హాల్‌లో కాళోజి కళాక్షేత్రం నిర్మాణం పనులపై కుడా చైర్మన్ హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్, వరంగల్ కలెక్టర్ కూడా వైస్ చైర్మన్ ప్రవీణ్యలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి కళాక్షేత్రాన్ని పూర్తిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని రకాల పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొని రావాలని అన్నారు. కాళోజి కాలక్షేత్రంలో ఆర్ట్ గ్యాలరీని అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు. కాళోజి రచనలు, సాహిత్యం, జీవిత చరిత్ర, పరిశోధనలు, ఆయన వాడిన వస్తువులు, ఫోటోలు, డాక్యుమెంటరీలు సంపూర్ణంగా ఆర్ట్ గ్యాలరీలో ఉండాలని అన్నారు. ప్రేక్షకులకు సీటింగ్ లైటింగ్ సౌకర్య వంతంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. శబ్ధాలు ప్రాతినిధ్యం ఇవ్వకుండా శాస్త్రీయ పద్దతులు పాటించాలని అన్నారు. ఆడిటోరియం ఆవరణంలో ఏర్పాటు చేసే కాళోజి విగ్రహం జీవ కళ ఉట్టిపడే విధంగా నిర్మాణం చేపట్టాలని అన్నారు. కాళోజి కళాక్షేత్రం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే విధంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో కూడా పీవో అజిత్‌రెడ్డి, కాళోజి ఫౌండేషన్ చైర్మన్ రామశాస్త్రీ, ప్రధాన కార్యదర్శి విద్యార్థి కార్యదర్శి పొట్లపల్లి శ్రీనివాస్, ట్రేసరర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల దోపిడి చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోవాలి

**- ఎబివిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్**

**ప్రభాతవార్త- హన్మకొండ:**
హనుమకొండ హరితహోటల్ ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ జిల్లాలో విచ్చలవిడిగా ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న కానీ విద్యాశాఖ అధిఆకరులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం సిగ్గు




చేటని అన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలు, పుస్తకాలు, యూనిఫామ్ అడ్మిషన్ దోబి ఏసినాన్‌ఏసి డిపాజిట్ల పేరుతో విద్యార్థుల నుండి భారీ మొత్తంలో ఫీజులు దోపిడి చేస్తున్న కానీ స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా ప్రైవేటు విద్యాసంస్థలను కొమ్ముకాస్తున్నారని అన్నారు. జిల్లాల్లో విద్యార్థులకు తీవ్రంగా అన్యాయం చేస్తూ ఫీజుల దోపిడి చేస్తున్న ప్రైవేటు సంస్థల ముందు ఆందోలన చేస్తామని హెచ్చరించారు. విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు ఎక్కువ ఫీజులు తీసుకుంటున్న విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోక పోతే జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా నాయకులు ప్రదీప్, పవన్‌గౌడ్, మధుగౌడ్, వినయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిషన్‌రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మొలుగూరి



**పరకాల, జులై 21, ప్రభాతవార్త**
కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా హైదరాబాద్‌లోని నాంపల్లి బిజెపి పార్టీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నాడు నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు మొలుగూరి బిక్షపతి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన హోమం, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బిజెపి నాయకులు జయంతిలాల్, మార్త బిక్షపతి, దుబాసి వెంకటస్వామి, పాలకుర్తి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**రాయపర్తి, జులై 21, ప్రభాతవార్త**
మండలంలోని మైలారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముదిరాజ్ సంఘము ప్రధాన కార్యదర్శి బొయిని చిన్నకుమార్ తల్లి బోయిన యాకమ్మ అనారోగ్యంతో మరణించగా శుక్రవారం వారి ప్రార్థీవ దేహానికి నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులను జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచి శ్రీనివాస్‌రెడ్డిలు పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, ఎంపిటిసి గాడిపల్లి వెంకన్న, రైతు కోఆర్డినేటర్ లేతాకుల మాధవరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ గబ్బెట యాకయ్య, ఉపసర్పంచ్ బాద సారయ్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గూడెల్లి వెంకన్న, పార్టీ ముఖ్య నాయకులు, పరుపాటి రవీందర్‌రెడ్డి, బైరు యాకయయ, చందునాయక్, సంకినేని ఎల్లస్వామి, ముదిరాజ్ సంఘము నాయకులు బోయిని కుమార్, బాధ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.






# పలు అభివృద్ధి పనులను పరిశీలించిన అడీషనరల్ కలెక్టర్

**రాయపర్తి, జులై 21, ప్రభాతవార్త**



మండలంలోని తిరుమలాయిపల్లి, కొండూరు, పెరికెవేడు గ్రామాలలో పలు అభివృద్ధి పనులను అడీషనల్ కలెక్టర్ అశ్వనితానాజీ వాకాడే, డీఎఫ్‌వో వసంతలు క్షేత్ర స్థాయిలో సందర్శించి తనిఖీ చేశారు. వైకుంఠ దామాలు, పల్లె ప్రకృతివనాలు, అవెన్యూ ప్లాంటషన్, డంపింగ్ యార్డు, నర్సరీ, గ్రామ పంచాయతీలో నిర్వహించాల్సిన రికార్డులన్నింటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కిషన్, ఎంపివో తుల రామ్మోహన్, సర్పంచ్‌లు కార్యదర్శి పాల్గొన్నారు.

# 22న జరిగే కేయూపరిధిలో జరుగు పరీక్షలు వాయిదా

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 21 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలతో రెడ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించిన దరిమిళా జూలై 22తేదీన కేయూ పరిధిలో జరుగు పరీక్షలు (డిగ్రీ/ఫార్మసీ/ఇంజనీరింగ్/ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ) వాయిదా వేసినట్లు, ఈనెల 20 నుంచి 22 మధ్య వాయిదా పడిన పరీక్షల షెడ్యూల్‌ను శనివారం ప్రకటిస్తామని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి ఒక ప్రకటనలో ప్రకటించారు.

# కేయూ వీసీ రమేష్‌కు వరంగల్ సీపీ రంగనాథ్ అభినందనలు

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 21 ప్రభాతవార్త :**



ఇటీవల బెంగళూరు, నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (న్యాక్) కేయూకు ఏప్లస్ గ్రేడ్ ప్రకటించిన నేపథ్యంలో వరంగల్ సీపీ ఏవీ.రంగనాథ్, వైస్‌ఛాన్సలర్ ఆచార్య టి.రమేష్‌ను వైస్ ఛాన్సలర్ కార్యాలయంలో అభినందించారు. కాకతీయ విశ్వవిద్యాలయానికి గొప్ప భవిష్యత్ ఉంది అని కొనియాడారు. ఆచార్య రమేష్ కమిషనర్‌ను శాలువా, జ్ఞాపికతో అభినందించారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు కూడా వైస్‌ఛాన్సలర్ వెంట ఉన్నారు.

# ఘనంగా నాయిని రాజేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 21 ప్రభాతవార్త :**



కేయూ మొదటి గేటు వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి 57వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అలువాల కార్తిక్ మాట్లాడారు. ఐదవ డివిజన్ కార్పోరేటర్ పోతుల శ్రీమన్నారాయణ, డివిజన్ అధ్యక్షులు భాష్‌పైన శ్రీధర్‌యాదవ్, సాయిరాం యాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు అరుణ్‌రెడ్డి, భీమ వినయ్, జన్నుపృథ్వీ, నెమలి, నితిన్ కూతటి సేవాగ్ ధరావత్, మహేష్ షేక్ యునెస్, అజ్మీర సునీల్, అఖిల్ విద్యార్థినాయకులు పాల్గొన్నారు.

# వర్షపు నీటిని వృథా కాకుండా చర్యలు

**పర్వతగిరి, జులై 21, ప్రభాతవార్త**
మండలంలోని కల్లెడ గ్రామంలో వర్ధన్నపేట శాసన సభ్యులు ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు నూతనంగా నిర్మించిన ఊరచెరువు రెండు తూముల షటర్స్‌లను నీరు వృదాగా పోకుండా చెరువులో న్లి ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, ఎన్నమనేని అశోక్‌రావు, దుగ్యాల వసంతరావు, వెంకన్న, విజయ్, దుర్గేష్, చేరాలు, రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**నర్సంపేట, జులై 21, ప్రభాతవార్త**

రానున్న మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖవారు హెచ్చరించారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. అత్యవసరమైతే తప్పా ఎవరు కూడా బయటకు వెళ్లవద్దని అన్నారు. పోలీస్ రెవిన్యూ మెడికల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రమాదాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ గ్రామ పంచా యతీ సిబ్బంది వార్డులలో కాలవలలో నీళ్ల నిల్వలేకుండా ప్రజలు దోమల భారిన పడకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిదులు, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాల న్నారు. సీజనల్ వైరల్, వైరల్ ఫివర్ భారిన



పడకుండా ప్రజలు జాగ్రత్త వహిం చాలి. మీ ఇంటిని చుట్టు పరిసర ప్రాంతా లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకో వాలి. ఏదైనా అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే దగ్గరలో ఉన్న డాక్టర్‌ను సంప్రదిం చాలన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు తల ెత్తినప్పుడు ప్రతి మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో అత్యవసర హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలని ఎమ్మెల్యే కోరారు.

# పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలి

**- ఆగస్టు 12న ఛలో హైదరాబాద్**

**నర్సంపేట, జులై 21, ప్రభాతవార్త**

పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని టిఎస్‌సిపిఎస్ఇయు రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ అన్నారు. శుక్రవారం టిఎస్‌సిపిఎస్ ఈయు ఆధ్వర్యంలో తలపెట్టిన పాతన పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర శుక్రవారం నర్సంపేట పట్టణంకు చేరుకోగా సిపిఎస్ ఉద్యోగులు భారీగా తరళివచ్చి రాష్ట్ర శాఖకు స్వాగతం పలికారు. పాకాల సెంటర్ నుండి పాదయాత్రగా బయలుదేరిన సీపిఎస్ ఉద్యోగులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పణ చేసి రెడ్డి ఫంక్షన్‌హాల్‌కు చేరుకొని సమావేశంలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థితప్రజ్ఞ మాట్లాడుతూ రాష్ట్రంలో సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల సంఖ్య నేడు




రెండు లక్షలకు చేరిందని వారందరు ముక్తకంఠంతో సిపిఎస్ రద్దు కోరుతున్నారని తెలియజేశారు. గతంలో టిఎస్ సిపిఎస్ ఆధ్వర్యంలో శంఖారావం జన జాతర, అయుత ధర్మదీక్ష వంటి కార్యక్రమాలు చేయడం జరిగింది. ఫలితంగా సిపిఎస్ ఉద్యోగులకు గ్రాట్యూటీ సౌకర్యము, ఫ్యామిలీ పెన్షన్స్ సౌకర్యంని సాధించడం జరిగిందన్నారు. వాటిలో భాగంగా నేడు అభినహితో కబీ నహి అంటూ పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను గద్వాల జోగులాంబ అమ్మవారి సన్నిధి నుండి ప్రారంభించడం జరిగిందన్నారు. అక్టోబర్ 1న రామ్‌లీలా మైదానంలో 25 లక్షల మంది ఉద్యో గులతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పాతపెన్షన్ విధానాన్ని అమలు పర్చడంతో పాటు పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శి ఈ సురేష్‌గౌడ్, రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి రవిచంద్ర, రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి, ప్రచార కార్యదర్శి శ్రీకాంత్‌నాయక్, వరంగల్ అధ్యక్షుడు కే.రవీందర్‌రెడ్డి, వరంగల్ ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు, పిఆర్టీఇయు టీఎస్ అధ్యక్షులు ఈదునూరి రవీందర్‌రెడ్డి, డీటీఎఫ్ అధ్యక్షులు భద్రయ్య, వివిధ సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నర్సంపేట పట్టణ అధ్యక్షులు పాత శ్యామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలి



**నెక్కొండ, జులై 21, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల మండల అధ్యక్షుడు భూక్య నరేష్ అన్నారు. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నెక్కొండ అంబేద్కర్ సెంటర్ వద్ద నిరవదిక సమ్మె 16వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం ఇంత వరకు మా సమస్యలను పట్టించుకోవట్లేదని ఈ రోజు మా కార్మికుల నిరసన తెలుపుతున్నారని గ్రామ పంచాయతీ ఉద్యోగులు గత 40 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో నిత్యం పారిశుద్ధ్య పనులు మంచినీటి సరఫరా తదితర అనేక పనులలో గ్రామాలను ఉంచుతూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవ చేస్తున్న గ్రామపంచాయతీల కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. శ్రీనివాస్‌పాషా, గజ్జల శివరాజు, గుగులోతు రవి, కిషోర్, రాజు, రవి, సతీష్, రథకృష్ణ, మధుర హైమ, యాగలక్ష్మి, స్వరూప, ఉపేంద్ర, లక్ష్మి సుజాత, రాధిక కళ, సబిత, లచ్చమ్మ సూరమ్మ, రమ, నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళను అవమానించిన దుండగులను కఠినంగా శిక్షించాలి



**నర్సంపేట, జులై 21, ప్రభాతవార్త**

మణిపూర్‌లో ఆదివారి గిరిజన మహిళను నగ్నంగా ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మహిళలపై రోజు రోజుకు అరాచకాలు మితిమీరి పోతున్నా నియంత్రణ చర్యల్లో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయన్నారు. ఈ ఘటనకు కారకులైన నిందితులకు కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఘటనకు బాధ్యత వహిస్తూ మణిపూర్ బిజెపి ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా, సిఐటియు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.

## గ్రామ పంచాయతీ నూతన భవనం ప్రారంభం

**చెన్నారావుపేట, జులై 21, ప్రభాతవార్త**




మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవణాన్ని గురువారం సాయంత్రం ప్రారంభించారు. రాజీవ్‌గాంధీ శక్తి అభియాన్ పథకం ద్వారా రూపాయలు 20లక్షలు మంజూరి కావడంతో అట్టి నిర్మాణ పనులు తొలిసారిగా కాల్‌నాయక్‌తండా గ్రామం పూర్తి చేసింది. ఈ మేరకు గ్రామ సర్పంచ్ బాదావత్ రజిత వీరన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పి ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న గ్రామ పంచాయతీకి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోనే ఎక్కడ లేని విధంగా తొలాసారిగా భవనం మంజూరి అయి పూర్తి కావడంతో సర్పంచ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. నేరుగా ప్రభుత్వ ఫలాలు ప్రజలు అందించడమే లక్ష్యమన్నారు. అంతేగాక మారుమూల గిరిజన తండాల్లో ఇలాంటి పక్కా భవనాలు ఏర్పాటు కావడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, ఎంపిటిసి గుండాల మహేందర్, నాయకులు జున్నుతుల రాంరెడ్డి, జక్క అశోక్, కందికృష్ణచైతన్య, వార్డు సభ్యులు బానోతు రాజేందర్, తిరుపతి, కౌసల్య, వినత, గ్రామ పార్టీ అద్యక్షులు గుగులోతు రవి,పాల్గొన్నారు.

## ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ కన్వీనర్

**నర్సంపేట, జులై 21, ప్రభాతవార్త**



నర్సంపేట, ఆర్డీవోగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న కృష్ణవేణికి శుభాకాంక్షలు తెలిపిన నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మాజీ ఎంపిపి తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నాంపెల్లి వెంకటేవ్వర్లుగౌడ్ ఎన్నికల నియమావళి రాజకీయ పార్టీలతో రివ్యూ మీటింగ్‌లో శుక్రవారం సాయంత్రం నిర్వహించగా పాల్గొన్న పార్టీ ప్రతినిధులుగా సమయ సమావేశానికి ముందు నూతనంగా బాధ్యతలు తీసుకున్న కృష్ణవేణికి పూలమొక్కను అందజేసి ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలు అందించాలని ఇందుకు కాంగ్రెస్ పార్టీ వంతుగా సహకారం అందిస్తామని పేర్కొన్నారు.



# నర్సంపేట వార్త

## మత్తడి పోస్తున్న ముగ్ధుంపురం ఊరచెరువు

**చెన్నారావుపేట, జులై 21, ప్రభాతవార్త**



మండలంలోని ముగ్ధుంపురం ఊరచెరువు గురువారం రాత్రి నుండి మత్తడి పోస్తుంది. ఇప్పటికే గత నాలుగు రోజుల నుండి కురిసిన ఎడతెరిపి లేని వర్షాలతో మండలంలో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. పలు కుంటలు మత్తడులు పోస్తుండగా మరికొన్ని చెరువులు పూర్తి స్థాయిలో నిండుకుంటున్నాయి. కాగా ముగ్ధుంపురం ఊర చెరువుకు వదర ప్రవాహం ఎక్కువగా ఉండటంతో మత్తడి పోస్తుంది. గురిజాల, గుంటూరుపల్లి, అక్కల్‌చెడ గ్రామాల్లోని చెరువులు కుంటలు మత్తళ్లు పోయగా ఆ నీళ్లన్ని ముగ్ధుంపురం ఊరచెరువులోకి చేరుకుంటున్నాయి. దీంతో ఊర చెరువు మూడు ఫీట్ల ఎత్తుతో మత్తడి పోస్తు పరవళ్ల తొక్కుతుంది. ఇటీవలి వరకు ఆశించిన స్థాయిలో నీళ్ల లేక చెరువు బోసిపోయి కనిపించింది. అలాంటిది ఏకదాటిగా కురిసిన వర్షాలతో వరద ప్రవాహంతో పూర్తి స్థాయిలో నిండుకొని మత్తడి పోస్తుంది. దీంతో ఆయా కట్టు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా మత్తడి వద్ద ఉదయం నుండి సాయంత్రం వరకు చేపల వేట కొనసాగింది.

## ఇండ్ల మంజూరి కోసం బిజెపి నాయకుల ఇంటింటి సందర్శణ

**చెన్నారావుపేట, జులై 21, ప్రభాతవార్త**



అర్హులైన పేదలందరికి రెండు పడక గదుల ఇండ్ల మంజూరి కోసం బిజెపి నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఇంటింటి సందర్శణ చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామీణ అవాస్ యోజన పథకం ద్వారా రెండు పడక గదుల ఇండ్లు మంజూరి కానున్నాయి. ఇందుకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ దామెరుప్పుల శేఖర్, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్యల ఆధ్వర్యంలో చెన్నారావుపేట గ్రామంలో సందర్శించారు. అర్హులైన కుటుంబాల వద్దకు వెళ్లి ఇండ్ల మంజూరి కోసం వారు దరఖాస్తు పత్రాలు తీసుకున్నారు. ఎలాంటి ఖర్చులు లేకుండా పేదలకు ఉచిత దరఖాస్తులు చేసి ఇండ్లు మంజూరి చేయిస్తామని వారు పేర్కొన్నారు. ఇండ్ల నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం లేదన్నారు. ఇక కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అర్హులైన వారికి ఇండ్లు మంజూరి అవుతాయని కావున ప్రజలు పార్టీలకు అతీతంగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జిలు మామిడాల రమేష్, మేడి సుధాకర్, దామెరుప్పుల శ్రీను, ఆంగోతు తిరుపతి, లచ్చ్యు, మహేందర్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే పుట్టిన రోజు వేడుకలు

**నెక్కొండ, జులై 21, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని ఆర్అండ్ బి గెస్ట్ హౌస్‌లో గౌరవనీయులు జాతీయ కాంగ్రెస్ పార్టీ రథసారథి మల్లికార్జున కర్గే జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డిల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రగు, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లావుద్య తిరుపాల్‌చౌహాన్, ఈదునూరి సాయికృష్ణ, ఎంపిటిసి మాలోతు రవి, మండల కార్యదర్శి దూదిమెట్ల మల్లిక్‌యాదవ్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తాటిపర్తి నగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ మహిళలపై దాడులకు కాంగ్రెస్ నిరసన

**ములుగు జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో**

**ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాజీనామా చేయాలి**

**మణిపూర్ ప్రభుత్వం రద్దుకు ఎమ్మెల్యే సీతక్క డిమాండ్**

**ములుగు, జూలై 21, ప్రభాతవార్త :**
మణిపూర్ లో మహిళలపై దాడులను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం ములుగు పట్టణంలోని జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో జరిపి, నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క పాల్గొని మాట్లాడుతూ దేశంలోని మహిళలపై ఏదో ఒకరకంగా దాడులు జరుగుతున్నాయని, దీనికి నిదర్శనం మణిపూర్ లో జరిగిన మహిళలపై దాడులేనని అన్నారు. అధాని ఆస్తులు పెంచుకోవడానికి మణిపూర్‌లో 53 వేల ఎకరాల్లో మైనింగ్ కోసం అక్కడి ప్రజలపై మహిళలపై విచక్షణ రహితంగా కొడు తూ మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ కొడుతూ చంపుతున్నారని, ఈ విషయంపై ప్రధాన మంత్రి నరేంద్రమోడీ స్పందించకపోవడం బాధాకారమని ఆమె ఆవేదన చెందారు. ఈ సంఘటనకు బాధ్యత వహిస్తూ నరేంద్రమోడీ ప్రభుత్వం రాజీనామా చేయాలని, మణిపూర్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలని సీతక్క డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాం గ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండీ. ఆయూబ్ ఖాన్, బీసీ సెల్



జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, మండల అధ్యక్షుడు ఎండీ. చాంద్ పాషా, ఎంపీపీ విజయ స్వరూప, జడ్పీటీసీ పుల్సం పుష్పలత శ్రీనివాస్, ములుగు పట్టణ అధ్యక్షులు చింతని ప్పుల బిక్షపతి, సహకారం సంఘం అధ్యక్షులు బొక్క సత్తిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, నాయకులు అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలి

**ఎమ్మెల్యే రేగ కాంతరావు**

**వెంకటాపురం(నూగూరు),ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వరద ముంపు ఉన్న ప్రాంతాలలో ప్రభుత్వ చీఫ్ విప్,పినపాక ఎమ్మెల్యే రేగ కాంతరావు పర్యటించారు.ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అధికారులు అందుబాటులో ఉండి వారికి దిశానిర్దేశం చేయాలన్నారు.పర్యటనలో భాగంగా ఉప్పేడు వీరాపురం పంచాయతీ ముంపు గ్రామాల్లోని ప్రజలతో అయన మాట్లాడారు టేకులబోరు,తుర్సా వానిగూడెం,వెంగళరావుపేట ప్రజలు వారి సమస్యలను అయన దృష్టికి తీసుకువెళ్ళరు వారికి వేరేప్రాంతంలో ఇళ్ళ



స్థలాలు ఏర్పాటు చేసి ఇళ్ళు నిర్మించాలని వారు కోరడంతో సమస్యను అదిస్టానం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరానికి కృషిచేస్తా అని వారికి హామి ఇచ్చారు.అనంతరం స్ధానిక అర్అండ్‌బి అతిధి నివాసంలో విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడారు ఈసందర్భంగా అయన మాట్లాడు తూ భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి పెరుగుతుండడంతో సిఎం కేసిఆర్ అదేశాలతో జిల్లా యంత్రాగం,జిల్లా మంత్రి పువ్వాడతో కలిసి వరదలపై సమీక్ష జరపడం జరిగింది అని గతంలో జరిగిన తప్పులు దోర్లకుండా ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం అన్నారు అందులో భాగంగా వెంకటాపురం,వాజేడు మండలాల ముంపు ప్రాంతాల ప్రజలను,అధికారులను అప్రమత్తం చేయడంతోపాటు పునరావాస కేంద్రాలు ఏర్పాటులను పరిశీలించడం జరిగింది అన్నారు ఈకార్యక్రమంలో జెడ్పీచైర్‌పర్సన్ బడే నాగ జ్యోతి, జెడ్పీటిసి పాయం రమణ,మాజీమార్కెట్ కమీటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య,మండల అద్యక్షుడు గంపా రాంబాబు,కార్యదర్శి పిలారిశెట్టి ముళలి,సర్పంచ్‌లు చిడెం యామిలి,పూనెం శ్రీదేవి అధికార ప్రతినిధి డర్రా దామోదర్ తదితరులు పాల్గోన్నారు.

## సమస్యల పరిష్కరానికి కృషి చేయాలని వినతి



**వెంకటాపురం (నూగూరు), జూలై21,ప్రభాతవార్త:**
మండల కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి తెలంగాణ బిజేపి అద్యక్షుడిగా కిషన్‌రెడ్డి శుక్రవారం నాడు ప్రమాణస్వీకారం చేయడంతో అకార్యక్రమానికి అయన హాచరైయ్యారు.ఈసందర్భాంగా అయనకు శుభకాంక్షలు తెలిపిన అయన ఇదే కార్యక్రమంలో ఈటల రాజేందర్,ఎంపి అర్వింద్‌లను కూడ కలిసిన అయన భద్రాచలం నియోజక వర్గం వ్యాప్తంగా ఉన్న సమస్యలు పరిఫ్కరించడంతో వాజేడు, వెంకటా పురంలోని పలు సమస్యలు సత్వరమే పరిష్కరం అయ్యేల చూడలని వినతిపత్రం అందజేశారు.

## మొగిలి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



**వెంకటాపూర్, జూలై 21, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కొండ మొగిలి అనారోగ్యంతో మృతి చెందటంతో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మల్క రమేశ్, ఎంపీపీ భర్త, జిల్లా నాయకులు బుర్ర సమ్మయ్య గౌడ్, మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తండ రమేష్, గ్రామసర్పంచ్ గట్టు కుమారస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్ లతో పాటు పలువురు నాయకులు ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షులు వీరగాని సాంబయ్య, మండల అధికార ప్రతినిధి ముడిగె రాజ్ కుమార్, జాగృతి జిల్లా నాయకులు అంతటి రాము, బండ్ల రాజయ్య, చిర్ర వీరస్వామి, కొత్తపల్లి ఆనందం, పత్రి దశరథం, టిటియు జిల్లా అధ్యక్షులు ఎండీ. సర్వర్ అహ్మద్, పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర నాయకులు పెండ్యాల సలేంద్రం తదితరులు పాల్గొనా న్నరు.

## ఎస్ఐ వెంకటేశ్వరరావు సేవలు మరవలేనివి

**తాడ్వాయి ప్రభాతవార్త:**
శుక్రవారం తాడ్వాయి మండలం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా సమర్ధవంతంగా విధులు నిర్వహించిన ఎస్ఐ వెంకటేశ్వరరావు సేవలు మరువలేనివని, ఆయన చేసిన సేవలు, పనులు ఎంతో గొప్పవని ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు దండుగుల మల్లయ్య అన్నారు. వెంకటేశ్వరరావు ఆయాములో మేడారం జాతరను విజయవంతం చేసి తల్లి ఆశీస్సులు పొందారన్నారు. అనంతరం మండలంలోని బిఆర్ఎస్ నాయకులు అందరూ కలిసి మొక్కను బహుమతిగా ఇచ్చి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిసిసి డైరెక్టర్ పులుసుం పురుషోత్తం, పైర్వ అధ్యక్షులు, దిడ్డి మోహన్‌రావు, ముంద్రాతి రాజశ్రీ, బండారి చంద్రయ్య, సర్పంచులు నాగేశ్వరరావు, పులూరు గౌరమ్మ, సమ్మిరెడ్డి, శ్రీధర్, చిడం బాబురావు, ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, కాయితి లింగచారి, శివరాజ్ నాగక్క, రఫిక్, వసంతరావు, గ్రామకమిటీ అధ్యక్షులు రంగు సత్యం, యాలం విక్రమ్, సోషల్ మీడియా ఇంచార్జ్ బందెల తిరుపతి, రజాక్, శ్రీను పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు ర్యాలీని విజయవంతం చేయాలి

**టిటియు జిల్లా అధ్యక్షులు ఎండీ. సర్వర్ అహ్మద్**

**ములుగు, జూలై 21, ప్రభాతవార్త :**
సిపిఎస్ రద్దును కోరుతూ టిఎస్‌సిపిఎస్‌ఈయు తలపెట్టిన ర్యాలీని విజయవంతం చేయాలని టిటియు ములుగు జిల్లా అధ్యక్షులు ఎండీ. సర్వర్ అహ్మద్ తెలిపారు. ములుగులో ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈ నెల 22న గట్టమ్మ దేవాలయం వద్ద ఉదయం 10 గంటలకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని. సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని అన్నారు. ఈ ర్యాలీలో జిల్లాలోని మండల, జిల్లా, రాష్ట్ర బాధ్యులు, ప్రాథమిక సభ్యులు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపనిచ్చారు. ఈ సందర్భంగా టిటియు ప్రధానకార్యదర్శి గోరంట్ల రవీందర్, అసోసియేట్ అధ్యక్షుడు బి. రాజమౌళి, జగన్ కుమార్, అమెరిశెట్టి సారంగపాణి, జిల్లా నాయకులు పర్వతాల బిక్షపతి, పర్వతాల సతీష్ కుమార్, పోలిశెట్టి రామారావు, సౌందర్య, హేమలత, సుజాత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## సీతక్కకు కాంగ్రెస్ నాయకుల ఘన స్వాగతం



**ములుగు, జూలై 21, ప్రభాతవార్త :**
అమెరికాలో జరిగిన తానా సభలకు హాజరై తిరిగి వచ్చిన ములుగు ఎమ్మెల్యే సీతక్కకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘన స్వాగతం పలికారు. మొదట గట్టమ్మ తల్లి వద్దకు వచ్చి తల్లులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత కాంగ్రెస్ నాయకులు ఆమెను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవియాదవ్, వర్కింగ్ ప్రసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, నల్లెల భరత్ కుమార్, ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న , నాయకులు ఓంప్రకాశ్, గండె శ్రీను, మర్రి రాజు, బోడ రఘు, కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, అంగోత్ వంశీ, గుండెబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా ములుగు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల భిక్షపతి సీతక్కను శాలువాతో సన్మానించారు.

## లక్ష్మీదేవిపేటలో మాజీ ఎంపీటీసీ మృతి



**వెంకటాపూర్, జూలై 21, ప్రభాత వార్త :**
వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీ ృదేవిపేటలో మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ మొగిలి (68) తీవ్ర అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. ఆయన మృతిలో గ్రామంలో తీవ్ర విషాదచాయలు నెలకొన్నాయి. మొగిలి గత కొన్ని సంవత్సరాలుగా మధుమేహ వ్యాధితో బాధపడుతూ కాలును సైతం పోగొట్టుకున్నాడు. వ్యాధి ముదరడంతో దాని ప్రభావం మూత్రపిండాలపై పడి అవి చెడిపోయాయి. అతని కుమారుడు కొండ శంకర్, భార్యలతో పాటు కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో డయాలిసిస్ చికిత్స చేయిస్తున్నారు. ఈ క్రమంలో శరీరంలో రక్తం తక్కువగా ఉండటంతో రక్తం ఎక్కిస్తుండగా పక్షవాతం వచ్చింది. ఇక అప్పటి నుండి ఇంట్లోనే ఉంటూ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## మాజీ ఎంపీటీసీ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**ములుగు ఎమ్మెల్యే సీతక్క**

**కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం**



**వెంకటాపూర్, జూలై 21, ప్రభాతవార్త :**
మాజీ ఎంపీటీసీ కొ ండ మొగిలి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోట ని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములు గు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ కొండ మొగిలి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సీతక్క, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవియాదవ్, లక్ష్మీదేవిపేట గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ తిరుపతిలు వచ్చి మొగిలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మొగిలన్న మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఈ ప్రాంతంలో పార్టీ బలోపేతానికి పాటుపడ్డాడని ఆమె తెలిపారు. ఈ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఏ ఆపద వచ్చినా తాను చేయూతనందిస్తానని సీతక్క ఈ సందర్భంగా హామి ఇచ్చారు. కాగా ఈ సందర్భంగా కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక

# ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరా...

### దారి పక్కనే ప్రమాదకరంగా కుంగుతున్న భావి
### ఆపద పొంచి ఉన్నా రక్షణ కరువు..
### ఉన్నతాధికారులు స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలి..

**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండలం చౌటుపర్తి గ్రామ చెరువు కట్ట మీదుగా చర్లపల్లికి వెళ్ళే ఈ దారి ఇటీవల పాత బీటి రోడ్డు పాడవడంతో కొత్తగా వేయడం జరిగింది.ఈ కట్ట దారికి ఆనుకొని బావి కుంగిపోయి ఉండడంతో ప్రమాదకరంగా మారింది.వాహనాలు అదుపు తప్పినా,లోడు వాహనాలు వెళ్ళినా కుంగిపోయి ప్రమాదం జరిగే ప్రమాదం కనపడుతుంది.ఈ కట్ట దారి దాదాపు 15 నుండి 20 ఫీట్ల ఎత్తున ఉండడంతో చెరువుకు,ఇటు వ్యవసాయ బావికి మధ్య ఉండడంతో ఏ మాత్రం వాహనాలు అదుపు తప్పనా ప్రణాలు కోల్పోయే పరిస్థితి కనపడుతుంది.వర్షాకాలం మరింత కుంగి ప్రమాదకరంగా మారే ప్రమాదం ఉంది.ఓ పక్క రోడ్డుకు ఆనుకుని కుంగుతున్న బావి,మరోపక్క చెరువు ఉండడంతో ఆ కట్ట మీద నుండి వెళ్ళాలంటే ప్రయాణికులు జంకుతున్నారు.నిత్యం ఆ దారి వెంట వ్యవసాయ రైతులు,ప్రజలు వెళ్తుంటారు.ప్రమాదపు అంచున ప్రయాణం చేయాల్సి వస్తుందని వారు ఆవేదన చెందుతున్నారు.ఇక్కడ ఇంత ప్రమాదం పొంచి ఉన్నా అధికారులకు,ప్రజాప్రతినిదులకు పట్టడం లేదా అని రైతులు మాట్లాడుకుంటున్నారు.ఏదైనా ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరా అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు నిర్మాణం చేసేటపుడే అధికారులు పట్టించుకొని అక్కడ రక్షణగా గోడ నిర్మాణం చేపట్టినట్లయితే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని అధికారులు నిర్లక్ష్యంతోనే రక్షణ కరువైందని పలువురు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ఎలాంటి ప్రమాదాలు జరగకముందే ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని పలువురు వేడుకుంటున్నారు.





# ఈవీఎం ప్రదర్శన కేంద్రంను సందర్శించిన కలెక్టర్




**జనగామ టౌన్, జూలై 21 ప్రభాతవార్త :** జనగామ పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్( ఈవీఎం)పై అవగాహన, ప్రదర్శన కేంద్రంను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సందర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల పనితీరు గురించి తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఓటుహక్కు వినియోగం పారదర్శకతలపై ఈ అవగాహన కేంద్రం ద్వారా ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డీవో మురళీకృష్ణ, తహసీల్దార్ రవీందర్, డీఏవో ఆండాల్ పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతంలో పనిచేయడం నా అదృష్టం



**మహబూబాబాద్, జూలై21, ప్రభాతవార్త** గిరిజన ప్రాంతంలో సేవలందించడం వల్లనే ప్రజల మన్ననలు పొందగలిగానని వీటిని చిరకాల జ్ఞాపకంగా గుర్తుంచుకుంటానని ఖమ్మం అదనపు కలెక్టర్‌గా బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాలులో బదిలీ వెళ్తున్న అభిలాషఅభినవ్‌రోహిత్ దంపతులను జిల్లా కలెక్టర్ శాలువాకప్పి బోకెతో ఘనంగా సన్మానించారు. ఈ వీడ్కోలు సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, సహాయ కలెక్టర్ పింకేష్‌కుమార్, జెడ్పీసీఈవో రమాదేవి, డిఆర్‌డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పిన ఎమ్మెల్యే చల్లా

### కంఠాత్మకూర్ బ్రిడ్జి వద్ద నిరసన వ్యక్తం చేసిన కాంగ్రేస్ నాయకులు

**నడికూడ,ప్రభాతవార్త:** హన్మకొండ జిల్లా పరకాల నియోజక వర్గం నడికూడ మండల కంఠాత్మకూర్ గ్రామ శివారులో ఉన్న వాగు బ్రిడ్జి నిర్మాణంపై పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట తప్పారని ఆరోపిస్తూ కంఠాత్మకూర్ గ్రామ కమిటి అద్యక్షుడు బైరపాక భద్రయ్య ఆద్వర్యంలో వాగు వద్ద కాంగ్రేస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.గత నాలుగు నెలల క్రితం ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి నిరాణ పనులకు శంకుస్తాపన చేశారు శిలాపలాకాలకే పరిమితం గాని నిర్మాణం చేయలేదన్నారు. చిన్న వర్షానికే రాకపోకలకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.గత మూడు రోజులుగా వర్షాలు పడుతున్నందున పైనుండి వస్తున్న వదరకు వాగు పోవడంతో రాకపోకలు బందు కావడం జరిగింది.ప్రతి సంవత్సరం ఇలాంటి పరిస్తితి ఏర్పడుతుందని వారు ఆవేదన చెందుతున్నారు.ఎమ్మెల్యే మాట ఇచ్చారని వర్షాకాలం వచ్చేసరికి బ్రిడ్జి పనులు పూర్తి కావాలని చెప్పారని కనీసం ఇప్పటి వరకు పనులు మొదలు పెట్టలేదని అన్నారు.ఈ వర్షాకాలం కూడా ప్రజలు ఇబ్బందులు పడాల్సిందేనా అని డ్రిడ్జి వద్ద నిరసన వ్యక్తం చేశారు.

# వెంకటాపూర్‌లో ఉదయించని భాస్కరుడు

### విధులను నిర్లక్ష్యం చేస్తున్న వైనం
### కుంటిసాకు పనులతో హన్మకొండకే పరిమితం
### వెంకటాపూర్‌లో రెగ్యులర్‌గా విధులు నిర్వర్తించాలి
### వెంకటాపూర్ మండల వినియోగదారులు, రైతుల డిమాండ్

**ములుగు, జూలై 21, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందజేయాలనే లక్ష్యంతో ఎంతో కృషిచేస్తుండగా కొంత మంది అధికారులు తమ విధులు నిర్లక్ష్యం చేస్తున్నారు. వెంకటాపూర్ మండలంలో ఉదయించని భాస్కరుడు కేవలం హన్మకొండకే పరిమితం అవుతూ విధులు నిర్లక్ష్యం చేస్తున్నారు. దీనితో మండల ప్రజలు, వినియోగదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెద్దల అండదండలు, కుంటి సాకు పనుల (స్టోర్ వర్క్) పేరుతో నిత్యం హన్మకొండకే పరిమితం కావడంతో మండల ప్రజలతో పాటు కింది స్థాయి సిబ్బంది ఇబ్బంది పడుతున్నట్లుగా తెలుస్తుంది, సదరు విధ్యుత్ అధికారి గురించి నెలరోజుల క్రింతం జరిగిన సిజిఆర్ఎఫ్ సమావేశంలో వినియోగదారులు ప్రశ్నించగా అధికారులు దాటవేశారు. ఈ అధికారి విధుల్లో చేరి సుమారు 5 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ మండలంలోని 80 శాతం మంది ప్రజలకు తెలియడంటే అతిశయోక్తి కాదు. సదరు అధికారి మండల విద్యుత్ శాఖలో ఉన్నారని విషయం ఆ శాఖ సిబ్బందికి తప్పా ప్రజాప్రతినిధులకు, ప్రజలకు తెలియదనేది జగమెరిగిన సత్యం. ఇలాంటి అధికారిపై ఈ వారం ప్రభాతవార్త ప్రత్యేక కథనం.., వివరాలలోకి వెళితే అసలే తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ శాఖలో తక్కువ మంది విద్యుత్ సిబ్బంది ఉండటం వారిపై పనిభారం ఎక్కువగా ఉంటుంది. అలాంటి తరుణంలో ఉన్న సిబ్బందిలోని ఓ అధికారి తన విధులను లెక్కచేయకుండా కింది స్థాయి సిబ్బందిపై పనిభారం మోపుతున్నారనే అపవాదు వినిపిస్తుంది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో మొత్తం 4 సబ్ స్టేషన్‌లు ఉన్నాయి. వెంకటాపూర్‌లో ఒకటి, లక్ష్మీదేవిపేటలో ఒకటి, నర్సాపూర్‌లో ఒకటి, వెళ్తుర్లపల్లిలో ఒకటి మొత్తం నాలుగు సబ్ స్టేషన్‌లు ఉన్నాయి. విద్యుత్ సరఫరాకు మండలానికి ఒక ఏఈ, ఒక సబ్ ఇంజనీర్, ఒక సీనియర్ ఇన్స్‌పెక్టర్, ఇద్దరు లైన్ ఇన్స్‌పెక్టర్‌లు, ఇద్దరు లైన్‌మెన్‌లు, ఐదుగురు జూనియర్ లైన్ మెన్‌లతో పాటు మరికొంత కింది స్థాయి గ్రామీణ సిబ్బంది ఉన్నారు. అయితే అధికారులు ఎవరి పనిని వారు బాధ్యతాయుతంగా నర వ్ర్తించాల్సి ఉండగా ఓ సీనియర్ అధికారి మాత్రం తన విధుల పట్ల నిబద్ధత కొరవడింది. మండలంలో ఏఈ, సబ్ ఇంజనీర్ తరువాత పోజిషన్‌లో ఉండే ఆ అధికారి మాత్రం మండలంలో విద్యుత్ సమస్యలను పట్టించుకోవడం లేదని ప్రజలు బాహాటంగా ఆరోపిస్తున్నారు. నిత్యం ఎంతో పని ఒత్తిడిలో ఉండే విద్యుత్ సిబ్బంది మండలంలో ఎక్కడ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినా ఉన్న కొద్దిపాటి సిబ్బందే పనులు చేపట్టాల్సి ఉంటుంది. ఇటీవల అకాల వర్షాల కారణంగా వెంకటాపూర్ మండలంలో వందల సంఖ్యలో కరంటు స్తంబాలు విరిగి విద్యుత్ సరఫరా అస్తవ్యస్తమైంది. ఏఈ సురేశ్ ఆధ్వర్యంలో సబ్ ఇంజనీర్ సాంబరాజుల పర్యవేక్షణలో సుమారు పది రోజుల పాటు శ్రమించి మండలంలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. అప్పటి పరిస్థితిని పరిశీలించడానికి ఎస్ఈ, డీఈ, ఏడీఈ లతో పాటు పలువురు అధికారు వచ్చి పనులు వేగవంతం కావడానికి కృషి చేశారు. ఇప్పటికైనా విధుల నుండి తప్పించుకు తిరుగుతున్న సదరు అధికారిణి మండలంలో విధుల్లో చేరేలా చేసి, మండల ప్రజలకు మెరుగైన విద్యుత్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు, రైతులు, మండల ప్రజలు విద్యుత్ ఉన్నతాధికారులను కోరుతున్నారు.



## గోదావరి పుష్కరఘాట్‌ను
# సందర్శించిన జెడ్పి చైర్మన్

### అధికారులు, పార్టీ శ్రేణులు ముందస్తు చర్యలకు సిద్దంగా ఉండాలి
### సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తున్నారు
### జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి

**ఏటూర్‌నాగారం, జూలై 21, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రామన్నగూడెం పుష్కరఘాట్‌ను ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గోదావరి వదర ఉధృతిని మరియు వరదల వల్ల లోతట్లు ప్రాంతాలపై పడుతున్న ప్రభావాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రానున్న మూడు రోజలు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున గోదావరి వరదల ప్రభావం పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మండల పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో లబ్ది దారులకు సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేశారు .ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న ఏటూర్‌నాగారానికి చెందని ఐనాల పావణికి రూ. 48 వేల 500 చెక్కు, వావిలాల రాములమ్మకు రూ. 42500, హనుమాన్‌నగర్‌కు చెందిన దుబ్బ శ్రీనివాస్‌కు రూ. 37500, రామన్నగూడెంకు చెందిన పల్ల నరేష్‌కు రూ. 27500, శంకరాదిపల్లికి చెందిన కొండగొర్ల రమాదేవికి రూ. 20 వేలు , ఏటూర్‌నాగారానికి చెందని అటిక వెంకట రమణకు రూ. 18,000 మొత్తం రూ. 194,000 లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్బంగా జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తున్నారని అన్నారు. సీఎం సహాయ నిధి పధకం పేద ప్రజలకు ఎంతో అండగా ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, రైతు బంధు సమితి ములుగు,భూపాలపల్లి జిల్లాల అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, పీఏసీఎస్ చైర్మన్ అశోక్ గౌడ్, ఎంపిపి అంతంటి విజయ నాగారాజు, ఏటూర్‌నాగారం మండల బీఆర్ఎస్ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్దార్ పాషా, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కూనూరు మహేష్ గౌడ్, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, మండల మహిలా అధ్యక్షురాలు ఈసం స్వరూప,



ఎంపిటీసీలు అల్లి సుమలత శ్రీనివాస్, కుమ్మరి స్వప్న చంద్రబాబు, కోట నర్సింహులు, రామన్నగూడెం సర్పంచ్ దొడ్డ కృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య , జాడి భోజారావు,సప్పిడి రాంనర్సయ్య, లొటపిటల రాజేష్, ఇట్టం నాగరాజు, కాళ్ల రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరిన వరంగల్ తహశీల్దారు కార్యాలయం

## భయం గుప్పిట్లో నగర ప్రజలు సిబ్బంది
## భవనం పెచ్చులూడుతున్న చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు
## పట్టించుకోని జిల్లా ప్రజాప్రతినిధులు
## జరగరాని ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు

ప్రభాతవార్త– పోచమ్మమైదాన్:

గత 24 సంవత్సరాల క్రిందట అటవీశాఖ కార్యాలయంగా ఉన్నటువంటి ప్రస్తుత వరంగల్ మండల తహసీల్దార్ కార్యాలయ భవనం దాదాపు గత 25 సంవత్సరాలుగా వరంగల్ మండల ప్రజలకు సేవలు అందిస్తున్న విషయం అందిరికీ తెలిసిందే. కాగా తెలయనవలసిన విషయమేమిటంటే ఈ భవనము నిర్మించి దాదాపు 80 ఏళ్లు పూర్తి కావస్తున్నదని ప్రభుత్వాలతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు మరిన్ని కార్యాలయాన్ని పట్టించుకునే నాధుడే లేదని ప్రజా సంఘాలతో పాటు నగర ప్రజలు మండిపడుతున్నారు. నిత్యం ప్రజా సమస్యలతో రద్దీగా ఉండే వరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో గత కొంతకాలంగా భవనం పెచ్చులూడి పడుతూ విధుల్లో ఉన్న సిబ్బందికి అలాగే అవసరాల నిమిత్తం కార్యాలయానికి వస్తున్న ప్రజలకు తృటిలో ప్రమాదం తప్పుతున్నాదని ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని విధులు నిర్వహిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏండ్లుగా పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు వివిధ రకాల సేవలందించే తహసీల్దార్ ఉండే కార్యాలయాన్ని ఉన్నత స్థాయి అధికారులు, జిల్లా ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదనే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. పూర్తి వివరాల్లోకికెళితే వరంగల్ జిల్లా వరంగల్ మండల తహసీల్దారు కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో సిబ్బంది భయం భగంగానే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. నిత్యం ఈ కార్యాలయానికి వందల మంది వస్తుంటారు. ఈ శజథిలావస్థకు చేరిన భవనాన్ని చూసి కొంత మంది భయాందోళన చెందుతున్నారని ఈ క్రమంలో ఇటీవల సాయంత్రం కార్యాలయంలో బిఎల్‌వోలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఓటర్ బెస్ట్ ప్రిపరేషన్ వర్క్‌లో ఉండగా భవనం సిలింగ్‌పై నుంచి పెచ్చులు ఊడి పడగా దాంతో సిబ్బంది భయభ్రాంతులకు గురయ్యారు. అయితే ఆ బిల్ల సిబ్బంది కూర్చున్న పక్కకు పడటంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. ఒక వేళ అంతేసి బరువున్న సిమెంట్ బిల్ల సిబ్బందిపై పడి జరగరాని ప్రమాదం జరిగి ఉంటే పరిస్థితి ఏమిటని కొందరు ఘాటుగా ప్రశ్నిస్తున్నారు. అసలే వర్షాకాలం గతంలో నగరంలో ఉన్న పాత భవనాలు కుప్పకూలి అమాయకపు ప్రజలు బలయ్యారని ప్రస్తుతం ఉన్న ఈ భవనం పరిస్థితిలో ఇంక మరెన్నో ఇబ్బందులు ప్రమాదాలు పొంచి ఉన్న నేపథ్యంలో నూతన భవనాన్ని నిర్మించే ఆలోచన ప్రభుత్వానికి లేనప్పుడు వెంటనే ఈ కార్యాలయాన్ని వేరే చోటుకు మార్చాలని సిబ్బందితో పాటు ప్రజలు ప్రజా సంఘాలు కోరుతున్నారు. శిథిలావస్థకు చేరిన వరంగల్ తహసీల్దార్ వల్ల ప్రజలు, సిబ్బంది పడుతున్న ఇబ్బందుల గురించి ప్రచార మాధ్యమాల్లో వచ్చినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లుగా అధికారులు ఇటు జిల్లా ప్రజాప్రతినిధులు వ్యవహరించడం పట్ల ప్రజా సంఘాలు, నగర ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ఉన్నతాధికారులు కూడా స్పందించి ప్రభుత్వ ఆమోదంతో నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని నిర్మించేంతవరకు ఈ కార్యాలయాన్ని వేరే చోటికి మార్చాలని సిబ్బంది పాటు ప్రజలు కోరుకుంటున్నారు.











# డాన్ బాస్కో అనాధ ఆశ్రమంలో అన్నదానం



వరంగల్ జూలై 21 ప్రభాతవార్త:

వరంగల్ జిల్లా తెలంగాణ గెజిటెడ్ అదికారుల సంఘం ఉపాధ్యక్షులు, హనుమకొండ సబ్ రిజిస్టర్ తిరుక్కో వళ్ళుర్ సంపత్ కుమార్ జన్మదిన వేడుకలను శివనగర్ లోని డాన్ బాజ్కో అనాధ ఆశ్రమంలో ఘనంగా నిరనంహించారు. ఈ సందర్భంగా పిల్లల ఆనందోత్సవాల మధ్య కేక్ కట్ చేసి పిల్లలకు మరియు వృద్ధులకు అన్నదానం చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా తన జన్మదినాన్ని అనాధ ఆశ్రమంలోని చిన్న పిల్లల మధ్య జరుపుకోవడం చాలా ఆనందరంగా ఉందని, ముందు అనాధాశ్రమానికి నా వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అదేవిధంగా ఆర్థిక స్తోమత లేని చదువుకునే ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక సాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా అనాధాశ్రమ నిర్వాహకులు స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

# బిఆర్‌ఎస్ సోషల్ మీడియా వారియర్స్‌తో ఎమ్మెల్యే సమావేశం

ప్రభాతవార్త– పోచమ్మమైదాన్:

వరంగల్ ఓసిటిలోని ఎమ్మెల్యే నూతన క్యాంపు కార్యాలయంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్‌ఎస్ సోషల్ మీడియా ముఖ్యులతో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో చురుగ్గా పనిచేస్తూ, బిజెపి కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని, అలాగే తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలు సోషల్‌మీడియా వేధికగా ముమ్మర ప్రచారం చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ అటు విద్య ఇటు వైద్యంలో ముందున్నామని గత పాలకులు ఈ నియోజకవర్గాన్ని ఏ విధంగా వెనుకబడేశారో వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ముఖ్యమంత్రి నాయకత్వంలో ఎమ్మెల్యేగా తాను ఈ నియోజకవర్గాన్ని ఎంత గొప్పగా అభివృద్ధి చేశాము అనేది సోషల్ మీడియా కార్యకర్తలకు ఎమ్మెల్యే క్లుప్తంగా వివరించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో మంత్రి కేటిఆర్ మార్గనిర్దేశంలో ఈ నియోజకవర్గాన్ని కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేశామని మనం చేసిన పని చెప్పుకుంటూ ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలకు తిప్పికొట్టాలని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారియర్స్‌కు దిశానిర్దేశం చేశారు. కష్టపడితే కచ్చితంగా గుర్తింపు ఉంటుందని సోషల్‌మీడియా వారియర్స్‌కు ఎమ్మెల్యే నన్నపునేని భరోసానిచ్చారు.






# మణిపూర్‌లో జరిగిన ఘటనపై నిరసన కార్యక్రమం

## దోషులను వెంటనే ఉరితీయాలి: జేఏసీ



భీమదేవరపల్లి జూలై 21 ప్రభాతవార్త:

మణిపూర్ లో జరిగిన ఘటనపై దోషులను శిక్షించాలని మండల జేఏసీ నాయకులు ధర్నా చేపట్టారు. శుక్రవారం డాక్టర్ ఏదిలాపురం తిరుపతి ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమానికి సీనియర్ జేఏసీ నాయకుడు డ్యాగల సారయ్య ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రతిష్టాత్మక ప్రజాస్వామ్య దేశం అని పేరుకొంచిన భారత దేశంలోని మణిపూర్ రాష్టంలో కుకీ తెగకు చెందిన క్రిస్టియన్ల ఇండ్లను చర్చిలను మైతేయి తెగకు చెందిన హిందువులు 79 రోజులు హింసించి మారణ హోమం సృష్టించి అత్యాచారం చేసి నగ్నంగా ఇద్దరు మహిళలపై దాడి చేసిన దోషులపై మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం బిజెపి కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించపోవడం విడ్డూరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కేంద్ర మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వ పాలకులు భారత పార్లమెంటును రద్దుచేసి నైతిక విలువలు పాలకులు పాటించలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మైనారిటీ నాయకుడు షరీఫ్ ఉద్దీన్, ఎమ్మార్పీఎస్ నాయకుడు మాట్ల వెంకటస్వామి, తాళ్లపల్లి మధుకర్, గడిపే బిక్షపతి, మ్యాక స్వామి, రేణిగుంట్ల శ్రీను, కొంకట వెంకటస్వామి, వంగ రామచంద్రం, మిడిదొడ్డి రవి, గడిపే మొగిలి తదితరులు పాలొంతగ్గన్నారు.

# కమలాపూర్ మండలంలో 200 ఎకరాలలో పండ్లతోటలు పెంచాలి

## డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్

కమాలాపూర్ జూలై 21 ప్రభాతవార్త:

మండలంలోని అన్ని గ్రామాలలో సుమారు 200 ఎకారాల్లో వివిధ రకాల పంటలు పండ్లతోటలను పెంచాలని డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉపాధి హామి పథకం సమీక్ష సమావేశం జరిగింది. తెలంగాణకు హరితహారం, నర్సరీ, పండ్లతోటల పెంపకం గురించి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్ మాట్లుడుతూ మండలానికి 200 ఎకారలు టార్గెట్ ఇవ్వడం జరిగిదని, జామ, నిమ్మ, బత్తాయి, ఆయిల్ ఫామ్, డ్రాగన్ ఫ్రూట్, పండ్ల తోటలు పెంపకం చేపట్టాలని సూచించారు. లబ్దిదారుల ఎంపిక 5 ఎకరాలలోపు రైతులు గ్రామ పంచాయతీలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో ఇంటింటిక ఇంకుడు గుంతలు, కమ్యూటీ సోక్ పిట్స్, డ్రైనేజ్ వర్టికల్ సోక్ పిట్స్ నిర్మించాలని ఆదేశించినారు. లబ్దిదారుల ఎంపిక వెంటనే గ్రామపంచాయతీలో జరగాలని సూ చించారు. అనంతరం మండలంలో ఉపాధిహామి పథకం ఎక్కువ పనిదినాలు పని కల్పించిన పంచాయతీ కార్యదర్శులకు, క్షేత్ర సహాయకులకు, సాంకేతిక సహాయకులకు, కంప్యూటర్ లకు శాలువాలతో సత్కరించి బహుమానాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్, సింగిల్ చైర్మెన్ పేరాల సంపత్ రావు, ఎంపీడీఓ పల్లవి, ఎంపీవో విమల, ఏపీవో రమేష్, ఈసీ, టిఎలు, సిఒలు, ఆన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్షులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.



# అతిథి అద్యాపకుల నియామకానికి ధరఖాస్తుల ఆహ్వానం

మరిపెడ, జూలై 21, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సుల్లో అతిథి అధ్యాపకుల నియామకానికి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రేమలత శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్-1, తెలుగు-1, ఇంగ్లీష్-1, కామర్స్-2 మొత్తంగా 5ఖాళీలు ఉన్నాయన్నారు. సంబందిత పిజి సబ్జెక్టులో 55శాతం మార్కులు ఉండాలన్నారు. ఈ నెల 24వ తేదీలోపు ఆసక్తిగల అభ్యర్థులు ధరఖాస్తులో అందజేయాలన్నారు. ఈ నెల 25న ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు తెలిపారు.

జనగామ వార్త



# జనగామప్రాంత లయన్స్ ఆధ్వర్యంలో గవర్నర్ వెంకటేశ్వరరావుకు ఘనస్వాగతం

*జనగామ టౌన్, జూలై 21 (ప్రభాతవార్త) :* లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ అమెరికాలోని బోస్టన్ నగరం నందు జిల్లా 320ఎఫ్ గవర్నర్‌గా ప్రమాణస్వీకారం చేసి తిరిగి స్వదేశానికి చేరుకుని నేరుగా జనగామకు వచ్చిన నడమల్లి వెంకటేశ్వరరావుకు జనగామ ప్రాంత లయన్స్‌క్లబ్ సభ్యులు శుక్రవారం ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఉదయం జనగామ శివారులోని నందన గార్డెన్స్ కు చేరుకుని అక్కడినుంచి బ్యాండ్ బాజాలతో యాభైకార్లతో ర్యాలీగా జనగామ బస్టాండ్‌వరకు చేరుకుని అక్కడినుంచి లయన్స్ సభ్యులు స్వాగతం పలుకగా అక్కడినుంచి నెహ్రూపార్కు వరకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం బాణాపురంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో వేదపండితులు పూర్ణకుంభ స్వాగతంతో ఆహ్వానించగా ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం మా డిస్ట్రిక్ట్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మీల్స్ ఆన్ వీల్స్ రోజువారిగా జరిగే అల్పాహార వితరణ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పసరమడ్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా హరితహారంలో భాగంగా మొక్కలను నాటారు. రీజియన్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారికి పూర్వ జిల్లా గవర్నర్లు క్లబ్ సారథులు ఘనంగా సన్మానించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ తనపై ప్రేమాభిమానం చూపిన జనగామ ప్రాంత లయన్స్ అందరికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఇదే ఉత్సాహం సంవత్సరం అంతా సేవాకార్యక్రమాలను చేయాలని సూచించారు. కార్యక్రమంలో తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు, పూర్వ జిల్లా గవర్నర్ కాసం అంజయ్య, డాక్టర్ డి.లవకుమార్‌రెడ్డి, డీసీఎస్ వెంకటరమణ, డీసీటీ గోపాల్‌రావు, సి.ఉపేందర్‌రెడ్డి, వి.ప్రసాద్‌రావు, రీజియన్‌చైర్మన్ రాపాక విజయ్, రాజశేఖర్‌రెడ్డి, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ అండ్‌జోన్‌చైర్మన్ జైన రమేష్, సిద్దిమల్లయ్య, నరేందర్, రవీందర్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ విష్ణు దుర్గాదేవి అమ్మవారికి అభిషేకాలు అలంకరణ

*చిల్పూర్, జూలై 21 (ప్రభాతవార్త) :*



మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో శుక్రవారం విష్ణు దుర్గాదేవి అమ్మవారికి వైభవంగా ఆలయ పూజారి బంగిమటం సాత్విక్ ఆధ్వర్యంలో గ్రామభక్తులతో దుర్గాదేవికి పాలాభిషేకం, అర్చనలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ప్రత్యూషరెడ్డి, కొయ్యడ శ్రీధర్, కేసిరెడ్డి నిర్మల, పిట్టల రాజ్యలక్ష్మీ, కేశిరెడ్డి శోభ, సార రాజవ్వ, సోనాలి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

*చిల్పూర్, జూలై 21 (ప్రభాతవార్త) :*



చిల్పూర్ మండలంలోని తెలంగాణ జీపీ ఉద్యోగ, కార్మికసంఘాల జేఏసీ నిర్వహించే సమ్మె కార్యక్రమంలో మండల అధ్యక్షులు జీడి ఆనందం, ప్రధాన కార్యదర్శి గుగులోతు రతన్‌సింగ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు గూడూరు భాస్కర్ పాల్గొన్నారు. సమ్మెకు వెన్నుకూస కుమార్, వెంకటాద్రిపేట ఎంపీటీసీ, వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సారయ్య, రాజేష్, హరిలాల్, శ్రీను, వెంకట్రాజ్యం, సుమన్, రాజు, రేణుక, స్వర్ణ, రాధిక, రజని, బాబు,అరవింద్, వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ గవర్నర్ వెంకటేశ్వరరావుకు ఘనస్వాగతం

*రఘునాథపల్లి, జూలై 21 (ప్రభాతవార్త) :* లయన్స్ క్లబ్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ ఎన్.వెంకటేశ్వరరావు అమెరికాలోని బోస్టన్‌లో ప్రమాణస్వీకారం చేసిన తరువాత మొదటిసారి జిల్లాకు వస్తున్న సందర్భంగా వారికి స్థానిక లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి వారు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా బైక్‌ర్యాలీ నిర్వహించి స్థానిక విజయదుర్గా మాత ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పూర్వజోన్ చైర్మన్ లయన్ గంధ్ర శ్రీకాంత్, రీజియన్ చైర్మన్ రాపాక విజయ్, క్లబ్ అధ్యక్షుడు పి.శంకర్‌రెడ్డి, కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి కె.పదీప్‌కుమార్, సీనియర్ లయన్ శంకరయ్య, లక్ష్మణ్, రవికుమార్, అనిల్‌కుమార్, రాజు, శ్రీనివాస్, కృష్ణకుమార్ పాల్గొన్నారు.



## కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రీసంపూర్ణ కృష్ణ యజుర్వేద పారాయణం

*జనగామ కల్చరల్, జూలై 21 (ప్రభాతవార్త) :*



జనగామ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి నగరేశ్వర శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో అధిక శ్రావణ పురుషోత్తమ మాస సందర్భంగా శ్రీ సంపూర్ణ కృష్ణ యజుర్వేద పారాయణంను గత రెండురోజుల నుంచి వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయం ప్రధాన అర్చకులు యల్లంభట్ల ప్రసాద్‌శర్మ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారంతో వేదపారాయణం పూర్ణవుతుందని, ఆదివారం ఉదయం కలశస్థాపన, రుద్ర చండీ హోమములు, మధ్యాహ్నం మహాపూర్ణాహుతి అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని, భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. వేదపారాయణంలో యల్లంబట్ల రాఘవశర్మ, రేవూరి సాయి విశ్వేశ్వరశర్మ, వెల్దిరాకేష్‌శర్మ, కొడకండ్ల రోహిత్‌శర్మతోపాటు పూజారులు అవ్వారు ప్రసాద్, త్రిపురనేని ఈశ్వర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి సేవాసమితి చారిటబుల్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో మహిళల నగ్న ఊరేగింపు బాధ్యత మోడీసర్కార్ దుర్మార్గ చర్య

*జనగామ, జూలై 21 (ప్రభాతవార్త) :*




మణిపూర్ రాష్ట్రంలో జాతుల మధ్య ఘర్షణను నిలువరించడంలో విఫలమైన ప్రధానమంత్రి మోదీ ప్రభుత్వంకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేయడం జరిగింది. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం మాట్లాడుతూ మూడునెలల నుంచి మణిపూర్ రాష్ట్రంలో మైతి, కుకి జాతుల మధ్యలో ఘర్షణ జరుగుతున్నదని, ఆ ఘర్షణలను నిలువరించడంలో మణిపూర్ రాష్ట్రంలో అధికారంలో బీజేపీ ప్రభుత్వం అదేవిధంగా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విఫలమైందని, ఆ ఘర్షణలను రాజకీయాలకోసం ఉపయోగించుకుంటుందని తెలిపారు. మణిపూర్ రాష్ట్రం సీఎం బీరన్‌సింగ్, పీఎం మోడీ తక్షణమే రాజీనామా చేయాలని, అత్యాచారానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థిసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నాయకులు వంశీ, వెంకన్న, రాజు, పవన్, మాయ, రేఖ, నళిని పాల్గొన్నారు.

## సైనికునికి కుటుంబానికి భద్రత కల్పించలేని మోడీ ప్రభుత్వం

**- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర**

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 21 (ప్రభాతవార్త) :*



దేశ సరిహద్దుల్లో తన ప్రాణాలు సహితం లెక్కచేయకుండా అనునిత్యం దేశ భద్రత కోసం పనిచేసే సైనికుని కుటుంబానికి రక్షణ కల్పించలేని బీజేపీ ప్రభుత్వమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర విమర్శించారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ మణిపూర్‌లో భార్యను తనకళ్లముందే తన భార్యతోపాటు మరో ఇద్దరు మహిళలను లాక్కెళ్లడం రక్షించేందుకు వెళ్లిన మరొక అమ్మాయి తండ్రిని చంపేసి ఆయుధాలు పట్టుకుని తన భార్యను నగ్నంగా వీధులలోతిప్పడం ఇది ముమ్మాటికి దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. 75ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇలా మహిళలను కించపరచడం ఇది బీజేపీ ప్రభుత్వ అసమర్థత పాలనకు నిదర్శనం అన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి మతాల మధ్య చిచ్చుపెట్టి ఓటుబ్యాంకు రాజకీయం చేస్తున్న బీజేపీకి రానున్న రోజుల్లో భంగపాటు తప్పదన్నారు. సైనికుని కుటుంబానికి రక్షణ లేకపోతే మాములు ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈసంఘటనను కాంగ్రెస్‌పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇలాంటి దుశ్చర్యలు జరగకుండా వెంటనే కేంద్ర ప్రభుత్వం కొత్త ఆర్డినెన్స్ జారీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండలస్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాలి వానకు రోడ్డుపై కూలిన చెట్టు తొలగింపు

*జనగామ రూరల్, జూలై 21 (ప్రభాతవార్త) :*



గత రెండు మూడు రోజులనుంచి ఎడతెరిపి లేని వర్షాలకు గాలివానకు జనగామ- సిద్దిపేట జాతీయ రహదారిపై గురువారం రాత్రి చెట్టు కూలి పోవడంతో వాహన దారులు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. సమాచారం తెలుసుకున్న ఎంపీపీ కళింగరాజు రోడ్డుపై కూలిన చెట్లను దగ్గరుండి తొలగింపచేశారు. దీంతో రాకపోకలకు రూట్ క్లియర్ అయ్యింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హాషీం, ఎంపీవో సంపత్‌కుమార్, లైన్‌మెన్ పంచాయతీ కార్యదర్శి ఇఫ్తాకారుద్దీన్, వీఆర్ఏ శ్రీనివాస్, వార్డుసభ్యులు సంపత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లకు వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలి

**- ఎమ్మెల్యే రాజయ్య**



**జఫర్‌గడ్, జూలై 21 ప్రభాతవార్త :** రెండు రోజులుగా కురిసిన వర్షాలకు ధ్వంసమైన రోడ్లను శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేయుటకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఎమ్మెల్యే రాజయ్య ఆదేశించారు. మండలంలోని వడ్డేగూడెం, సూరారం గ్రామాలలో పర్యటించి కోతకు గురై గండిపడిన రోడ్లను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈసందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజుల తరబడి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వడ్డేగూడెం నుంచి శంకర్‌తండా వెళ్లే రోడ్డుకోతకు గురైందని అధికారులను అప్రమత్తం చేసి తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టాలని ఆదేశించడంతో మరమ్మతులు చేయడం జరిగిందన్నారు. శాశ్వత మరమ్మతులు చేయుటకు ప్రనతిపాదనలు తయారు చేయాలని అధికారులను తయారు చేయాలని తెలిపారు. అదేవిధంగా సూరారం వెళ్లే దారిలో ఆర్ అండ్ బి రోడ్డు కోతకు గురైందని, రోడ్డుకు రివిట్మెంట్ గతంలో మంజూరు కావడం జరిగిందని, మరమ్మతులు చేయడం వలన మరల కోతకు గురయ్యే ప్రమాదం ఉంది కావున ప్రొటెక్షన్ వాల్ నిర్మించి సీసీరోడ్డు నిర్మాణంకు రీ ఎస్టిమేషన్ తయారుచేసి ప్రపోజల్స్ పంపించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే తప్ప ఎవరు బయటకు రావద్దని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, గ్రామసర్పంచ్ బల్లెపు వెంకటనరసింహారావు, మండల అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్**



**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 21 ప్రభాతవార్త :** ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల అధికారులు గ్రామాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డివిజన్‌కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని ఇరిగేషన్, పంచాయ తీరాజ్, ఎంపీడీవో, మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యుఎస్, పోలీస్‌శాఖల అధకారులతో తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ సమావేశం నిర్వహించారు. శుక్రవారం జరిగిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల గ్రామాల్లోని చెరువులు మత్తల్లు పోయడంతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటు సహాయక చర్యలు అందించాలని సూచనలు చేశారు. అదేవిధంగా గ్రామాల్లో పాత టైర్లలో గుంతలలో నీళ్లు నిల్వ ఉండకుండా చూడాలని అందులో దోమలు పెరిగిపోయి ప్రజలు రోగాలబారిన పడే ప్రమాదం ఉందన్నారు. కావున గ్రామపంచాయతీ కార్యదర్శులుగ్రామాన్ని శుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చెట్లుపెరిగి విద్యుత్ తగలకు తగలకుండా చూడాలని పెరిగిన కొమ్మలను తొలగించాలని, కరెంటు తీగలు వేలాడకుండా పాత ఇనుప స్తంభాలు తొలగించి వాటి స్థానంలో సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామల్లో ఎక్కడైన పాత ఇల్లుకూలిపోతే వాటి ఫోటోలు తీసి సమాచారం అందించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి వ్యాధి నివారణకు సంబంధించిన మాత్రలను గ్రామ ప్రజలకు అందించాలని వైద్య సిబ్బందికి తెలిపారు. సమావేశంలో డీటీ విజయకుమార్, ఆర్‌ఐ అర్జున్, రవీందర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా చండిక అమ్మవారికి పంచామృత అభిషేకం



**పాలకుర్తి, జూలై 21 ప్రభాతవార్త :** స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీ చండికాదేవికి శ్రీసూక్త విదానేన పంచామృతాభిషేకం, పట్టువస్త్రాలతో సుగంధ ద్రవ్యాలతో విశేష అలంకరణ, శ్రీలలిత సహస్రనామ పారాయణం, నీరాజన మంత్రపుష్పములు, తీర్థప్రసాద వితరణ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## నేడు బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో తిరునక్షత్ర హోమం మహోత్సవం

**చిల్పూర్, జూలై 21 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలం పరిధిలోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో అండల్ తిరునక్షత్ర హోమంలో అమ్మవారికి అత్యంత వైభవంగా అన్ని రకాల అభిషేకాలతో ఏడు గంటల సమయంలో జరపడం జరుగుతుందని, కావున అధికసంఖ్యలో భక్తులు తరలి విజయవంతం చేయాలని దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 11గంటలకు శ్రీవేంకటేశ్వరస్వామి వార కళ్యాణం జరపడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు రవీందర్‌శర్మ, సావిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది, రమేష్, విశాల్, రాజశేఖర్ పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ పథకం ఒకవరం

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**



**రఘునాథపల్లి, జూలై 21 ప్రభాతవార్త :** పేదింటి ఆడబిడ్డలకు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ ఒక వరమని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్దగల రైతువేదికలో తహసీల్దార్ అన్వర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజయ్య హాజరై కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ సంబంధించిన రూ.52.31లక్షల విలువైన చెక్కులను 52మంది లబ్ధిదారులకు అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు ఆడపిల్లల తల్లిదండ్రులు వారి పెళ్లికోసం అప్పులు చేసి వడ్డీలు కట్టలేక చేసిన అప్పు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయన్నారు. కానీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. అనంతరం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలగూడెం, మరిగడి గ్రామాలను కలుపుతూ వేసిన రహదారి, మేకలగట్టు గిద్దబండ తండా గ్రామాల మధ్యగల రోడ్డు కొట్టుకపోవడంతో ఎమ్మెల్యే రాజయ్య అక్కడికి వెళ్లి పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన రోడ్డునిర్మాణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గంగామణి, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోకల శివ కుమార్, నియోజకవర్గ ఇన్‌చార్జి వై.కుమార్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్, మహిళా అధ్యక్షురాలు తిప్పారపు మమత, మండల కోఆర్డినేటర్‌లు నామాల బుచ్చయ్య, తిప్పారపు రమ్య, ఆర్‌ఐలు బలరాం, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## గ్రామపంచాయతీ కార్మికులకు అన్నదానం

**-యలమంచి సీతారామయ్య ట్రస్ట్ ద్వారా కార్మికులకు భోజనాలు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు యలమంచి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్, సీపీయం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం చేశారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శిభిరాన్ని యలమంచి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సీపీయం పార్టీ నాయకులు శుక్రవారం సందర్శించి కార్మికులకు భోజనాలను పెట్టారు. చాలిచాలని వేతనాలతో అర్థాకలితో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గ్రామాలలో చెత్తాచెదారం పేరుకుపోయి అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సమ్మెను విరమింపజేసేలా ప్రభుత్వం వారి సమస్యలను తక్షణమే పరిష్కరించి కార్మికులు విధుల్లో చేరేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ మండల కార్యదదర్శి కారం పుల్లయ్య, యలమంచిశ్రీనుబాబు, యలమంచి వంశీకృష్ణ, బొల్లి సత్యనారాయణ, మర్మం చంద్రయ్య, బైరెడ్డి సతీష్, చుక్కా గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మూడు గేదెల అదృశంపై పోలీస్ స్టేషన్‌పై ఫిర్యాదు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండల పరిధిలోని తూరుబాక గ్రామానికి చెందిన పందుల నర్సింహారావు అనే రైతుకు చెందిన రెండు గేదెలు, ఒక దున్నపోతు అదృశం అయ్యాయాని శుక్రవారం దుమ్ముగూడెం పోలీస్ స్టేసన్ ఫిర్యాదు చేశాడు. మే నెలలో తిరుపతి వెళ్తూ తమ బంధువులకు గేదలను అప్పగించి వెళ్లగా గేదలు మేతకు వెళ్లి తిరిగి రాలేదని, వాటిని విలువ రూ.1,20,000 ఉంటుందని, గుర్తు తెలియని దొంగలు దొంగలించి ఉంటారని రైతు నరసింహారావు ఫిర్యాదు చేయగా ఎస్ఐ నర్సిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బీసీ బందు ఏర్పాటు ప్రతీ బీసీ హక్కు

**-జిల్లా బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి రామారావు**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** బీసీలకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, చాలా బీసీ కులాలను ఆ జాబితాలో కలపకుండా ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందని, అలాగే దళిత బందు ఏర్పాటు చేసినట్లుగా బీసీ బందు ఏర్పాటు చేసి అర్హులైన ప్రతీ బీసీకి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, అలాగే ఎన్నికల సమయం దగ్గరలోనే ఉన్నందున ఎలక్షన్ కోడ్ వచ్చేలోపే స్థానిక ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకెళ్లి త్వరగా ఈ కార్యక్రమాన్ని అమలు పరిచేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా బీసీలు ఏకమై ప్రభుత్వంపై పోరాటం చేయడానికైనా సిద్ధమేనని జిల్లా అధ్యక్షులు రామారావు తెలిపారు. మండల అధ్యక్షులు దాసరి సాంబా, బీసీ సంగం నాయకులు శ్రీనివాస్ గౌడ్, బీసీ సంగం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ముందస్తు చర్యలు అంటే ప్రచారం కాదు నిధులు కేటాయించాలి

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా విన్నపం**

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:** ముందస్తు చర్యలు చేపట్టడం అంటే ప్రచారం కాదని నిధులు కేటాయింపు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భద్రాచలం పట్టణంలోని ముంపు ప్రాంత కాలనీలను, పునరావాస కేంద్రాలను సిపిఎం బృందం సందర్శించింది. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సమీక్షలు నిర్వేహించడం, పునరావాస కేంద్రాలకు ప్లెక్సీలు కట్టడం, ప్రచారం చేయడం, ముందస్తు చర్యలు కాదని తక్షణమే ఆయా శాఖలకు నిధులు కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారు.

# అమరుల సంస్మరణ వారాన్ని గ్రామగ్రామన జరపండి

**-సీపీఐ(మావోయిస్టు)**

**మణుగూరు -పాల్వంచ ఏరియా**

**కమిటీ కార్యదర్శి సూర్య**

**చర్ల, ప్రభాతవార్త :**

జూలై 28 నుండి ఆగష్టు 3 వరకు అమరుల సంస్మరణ వారాన్ని గ్రామగ్రామాన జరుపండి అంటూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) మణుగూరు -పాల్వంచ ఏరియా కమిటీ కార్యదర్శి సూర్య పేరిట శుక్రవారం పత్రికలకు లేఖ విడుదల చేశారు. భారతదేశంలో బ్రాహ్మణీయ మనువాద దోపిడి వ్యవస్థ నిర్మాణ లక్ష్యంతో ప్రజలపై బిజేపీ ప్రభుత్వం కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతుక సూరజ్ కుండ్ వ్యూహాత్మక దాడిని ప్రజా పోరాటాలను తీవ్రం చేసి ఓడించండి అంటూ పిలుపునిచ్చారు. దేశంలో ఊడలు దిగిన రివిజనిజాన్ని బద్దలు కొట్టి దీర్ఘకాలిక ప్రజా యుద్ధ విప్లవ పంథాను రూపొందించిన భారత విప్లవ మహా నాయకులు, మన పార్టీ నిర్మాతలు, ఉపాధ్యాయులు కామ్రేడ్ చారుమజుందార్, కామ్రేడ్ కన్హయ్ చటర్జీలు చూపిన మార్గంలో ప్రజల్ని సంఘటిత పరుస్తున్న తరుణంలో కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న నిర్బంధకాండ అయిన ఆపరేషన్ సమాధాన్ -ప్రహార్ వ్యూహాత్మక సూరజ్ కుండ్ దాడిని ప్రజల సంఘటిత శక్తితో ఎదిరిస్తూ ఓడిస్తూ నేలకొరిగిన



విప్లవ వీరులకు జోహార్లు అర్పించాలంటూ పిలుపునిచ్చారు. 2022 జూలై 28 నుండి 2023 జూలై 28 వరకు సంవత్సర కాలంలో 100మందిక పైగా విప్లవ కారులు అమరులయ్యారని, నిస్వార్థంగా తమ కుటుంబాన్ని, భార్య పిల్లల్ని, బంధుమిత్రులను వదిలేసి తమ జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేసి ఒక మనిషిని మరో మనిషి దోచుకోలేనటువంటి, అసమానతలు లేని వర్గాలు, వ్యక్తిగత ఆస్తి లేనటువంటి ఎలాంటి బేధాలకు తావు లేనటువంటి, సమ సమాజ స్థాపన కోసం అమూల్యమైన ప్రాణాలను అర్పించిన వీరయోధులు, వీరవనితల జ్ఞాపకాలను నేమరేసుకుందాం, ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అమరుల సంస్మరణ వారాన్ని విప్లవ పట్టుదలతో పాటించాలని పిలుపునిస్తున్నామని పేర్కొన్నారు.

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఎజెండా అయిన బ్రాహ్మణీయ మనువాద దోపిడి వ్యవస్థను నిర్మించడానికై తన అధికార శాఖయైన బిజేపీ గత 9 సంవత్సరాలుగా దేశాన్ని శాసిస్తూ కోర్టులను, జైళ్ళు సీబీఐ, ఈడీ, ఎన్ఐఏ ఉపా (యుఏపీఏ) లాంటి సంస్థల్ని, క్రూరమైన చట్టాలను ఉపయోగించి ప్రశ్నించే వాళ్ళని, హక్కుల కోసం ఉద్యమించే ప్రజలను, ప్రతిపక్షాలను విప్లవోద్యమాన్ని జాతుల పోరాటాలను అణిచివేస్తున్నాయని, రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం తన తొమ్మిదేండ్ల కాలంలో రైతుల, కార్మికుల, ఉద్యోగుల, విద్యార్థుల, ఉపాధ్యాయుల, పోడు భూమి పట్టాల ఆది వాసీల, దళితుల, మహిళల సమస్యలను పరిష్క రించకు ఒడా వారి పోరాటాలను, విప్లవోద్యమాన్ని అణచి వేస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను, ప్రజా ఉద్యమాల్ని, విప్లవోద్యమాలపై కొనసాగిస్తున్న ఫాసిజాన్ని ఓడించాలని, అందుకై దీర్ఘకాలిక ప్రజాయుద్ధంగా చేరండంటూ, నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయాలంటూ ఇదే అమరులకు ఇచ్చే నిజమైన నివాళి అని ఆ లేఖలో పేర్కొన్నారు.

# మత సామరస్యానికి మొహరం

**ఈ నెల 29న షహాదత్ వేడుకలు**

**కరకగూడెం,ప్రభాతవార్త:**

కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండుగల్లో ముఖ్యమైనది మొహరం పండుగ ముస్లింలు పవిత్రంగా జరుపుకునే మొహరం నెల. మొహరం నెలలోనే పదోరోజుకు ఎంతో ప్రత్యేకత ఉంది, మొహమ్మద్ ప్రవక్త మనువడైన హాజరత్ హుస్సేన్(ర.జి)శత్రువుల చేతిలో వీరమరణం పొందుతారు. ఆయనతో పాటు 70 మంది వరకు మొహ్మద్ ప్రవక్త వంశానికి చెందినవారు అమరులవుతారు. ఈ ఏడాది జూలై 29 ఈ పండుగ రానుంది. రంజాన్, బక్రీద్ తరువాత ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగల్లో మొహరం ఒకటి. పది రోజులపాటు చేసే ఈ పండుగ ఇస్లాంకు సంబంధించిన ప్రవచనాలు మొహమ్మద్ ప్రవక్త బోధనలు వినిపిస్తాయి. దీన్నే పీర్ల పండగ అనికూడా అంటారు. మొహరం నెల పదోరోజున పీర్లను ఊరేగింపుగా తీసుక వేళుతారు. నగరాలు, పట్టనాలు గ్రామాల్లో పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. వాస్తవానికి మొహరం అనేది పండుగ కాదు. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం తొలి మాసాన్ని మొహరం నెలగా పిలుస్తారు. ఈ నెలలోనే పదో రోజు హజరత్ ఇమామ్ హుస్సేన్‌కు గుర్తుగా ప్రతిమలను ఊరేగించి తమ సంతాపం ప్రకటిస్తారు. ఈ ఏడాది జులై 29 ఈ పండగ రానుంది.

**పదోరోజుకు ఎంతో ప్రత్యేకత**

మొహరం నెలలో పదో రోజుకు ఎంతో ప్రత్యేకత ఉందని చెబుతారు. వారి కథనం ప్రకారం మహమ్మద్ ప్రవక్త మనువడైన హజ్రత్ హుస్సేన్ (ర.జి) శత్రువుల చేతిలో వీరమణం పొందారు. ఆయనతో పాటు 70 మంది వరకు మొహమ్మద్ ప్రవక్త వంశానికి చెందినవారు అమరులవుతారు. మొహమ్మద్ ప్రవక్త మరణాంతరం హజరత్ అబూబకర్



సిద్దీఖ్, హజరత్అలి, హజరత్ఉమర్ సైతం సుపరిపాలనందించారు. అయితే వీరి తరువాత వచ్చిన మావియా చక్రవర్తి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడు. అనంతరం తననుతాను యజీద్ ఖలీఫాగా ప్రకటించుకొని రాక్షసపాలన సాగించాడు. చెడు అలవాట్లకు బానిసైన యజీద్ ప్రజలను పిక్కుతినడం ప్రారంభించాడు.

**నమాజ్ చేస్తున్న సమయంలోనే..**

దీంతో అతడి దురాగతాన్ని హజరత్ హుస్సేన్ ఎదురించి ప్రజల పక్షాన నిలిచాడు శాంతి కోసం హుస్సేన్ ప్రతిపాదనలన్నీ యజీద్ తోసిపుచ్చి యుద్ధం ప్రకటించాడు. మొహరం నెల ఒకటో, రెండో రోజున ఇరాక్‌లోని కర్బలా మైదానంలో యుద్ధం ప్రారంభమైంది. ఎజీద్ సైన్యం హుస్సేన్‌తోపాటు కుటుంబ సభ్యులను చిత్రహింసలకు గురిచేసి మహిళలు, పసి పిల్లలను సైతం పాశవికంగా హతమార్చింది. మొహరం నెల పదవరోజు సాయంత్రం నమాజ్ చేస్తున్న సమయంలో ఇమామ్‌హుస్సేన్‌ను శత్రు సైన్యం చుట్టుముట్టింది ప్రార్థనలో భాగంగా సజ్దా చేస్తున్న సమయంలో భూమిపై తల ఆన్చడంతో వెంటనే శత్రుసైనం హుస్సేన్ శిరస్సును ఖండించింది. హుస్సేన్ తలతో సైన్యం ఊరేగుతూ విజయోత్సవం జరుపుకుంటుంది.

**హజరత్ హుస్సేన్ శాపం**

శత్రువుల చేతిలో 70 మంది వరకు మహమ్మద్ ప్రవక్త వంశానికి చెందినవారు అసువులుబాసారు. ఈ సందర్భంలో హజరత్ హుస్సేన్ తెగకు శాపం పడతారు. ఈ తెగకు ఎప్పటికీ మోక్షం ఇవ్వొద్దని అల్లాహ్‌ను ప్రార్థిస్తూ ప్రాణాలు విడుస్తారు. యుద్ధానంతరం యజీద్ తెగకు చెందినవారు పశ్చాతాపం చెంది దేవుడా మేము తప్పుచేశాము దైవ ప్రవక్త మొహమ్మద్ ప్రవక్త వంశానికి చెందిన వారిని మాచేతులతో హతమార్చాము కాబట్టి మమ్ముల్ని మన్నించమని గుండెమీద చేతులతో బాదుకుంటూ బిగ్గరగా ఏడుస్తు నిప్పులపై నడుస్తారు. అప్పటి నుంచి ప్రారంభమైన ఈసాంప్రదాయం నేటికీ కొనసాగుతుంది. మరోవైపు మహమ్మద్ ప్రవక్త కుటుంబానికి చెంది వ్యక్తులు అమరులైన సందర్భంగా వారికి సంతాపంగా రెండు రోజులు ఉపవాసం పాటిస్తారు. మొహరం నెలలోనే 10,11 రోజుల్లో ఉపవాస దీక్ష పాటించడాన్ని ముస్లింలు పవిత్రంగా భావిస్తారు. మొహరం నెలలో ముస్లింలు తమ ఇళ్లలో ఎలాంటి శుభకార్యాలు నిర్వహించరు. ఇస్లాంను వ్యాపించజేసేందుకు తన ప్రాణాలను సైతం త్యాగంచేసిన హజర్ ఇమామ్‌హుస్సేన్‌కు సంతాపం తెలిపే ఉద్దేశంతో దీన్ని పాటిస్తారు..



## సింగరేణి జీఎంలకు ఘన సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో శుక్రవారం జీఎం(ఈఅండ్ఎం) సెంట్రల్‌వర్క్‌షాప్ ఎల్వీ.గణపతిరావు, జీఎం(ఈఅండ్ఎం)కార్పోరేట్ సి.స్వామినాయుడు, జీఎం(ఈఅండ్ఎం) కార్పోరేట్ జి.సూర్యకుమార్‌లు పర్యటించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో స్థానిక జీఎం కార్యాలయం కాన్ఫిరెన్సు హాలు నందు వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఏరియా జీఎం మాట్లాడుతూ ఈనెల పదవీవిరమణ పొందుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ముగ్గురు జీఎంలను సన్మానించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం వీసం కృష్ణయ్య, అధికారులు డి.వెంకటేశ్వర్లు, నర్సి రెడ్డి, వెంకటరమణ, ఎస్.రమేష్, వీరభద్రరావు, డాక్టర్ మేరీకుమారి, కె.వెంకట్రావు, శ్రీనివాసమూర్తి, వెంగళరావు, అనురాధ, రవీందర్, వీరభద్రుడు, షబ్బీరుద్దీన్, శ్రీనివాసరావు, బాబుల్‌రాజు పాల్గొన్నారు.

## బీటీపీఎస్‌లో సాక్షన్‌పోస్టులు మంజూరు చేయాలి

**- 1535-కార్మిక సంఘం కేంద్రకమిటీ నాయకులు**



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21:**

భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్(బీటీపీఎస్)లో సాక్షన్ పోస్టులు మంజూరుచేయాలని 1535-కార్మిక సంఘం కేంద్రకమిటీ నాయకులు డిమాండ్‌చేశారు. శుక్రవారం బీటీపీఎస్ నందు జరిగిన కార్మికసంఘం సమావేశంలో సెంట్రల్‌కమిటీ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, జెన్కో రాష్ట్ర అధ్యక్షులు పి.రాము పాల్గొని మాట్లాడారు. ఖర్మాగారంలో సాక్షన్ పోస్టులు లేకపోవడం వల్ల చాలా ఏళ్లుగా ఉద్యోగులకు పదోన్నతులు లభించడం లేదన్నారు. ఉద్యోగులకు పదోన్నతులు కలిగే డీపీసీ నిర్వహించడంలో ఆలస్యం జరుగుతుందన్నారు. తక్షణమే డీపీసీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఖర్మాగారంలో పనిచేస్తున్న ఉద్యోగులకు డస్ట్, కోల్ అలెవెన్సులు వెంటనే మంజూరు చేయాలన్నారు. ఇప్పటికీ ఖర్మాగారంలో తాగునీటి సౌకర్యం, భోజనశాల లేవన్నారు. పని ప్రదేశాలలో తాగునీరు, భోజనశాలలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని బీటీపీఎస్ సీఈ బిచ్చన్నకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీటీపీఎస్ రీజియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.ప్రసాద్, ఎం.రాజమనోహన్, దానం నర్సింహారావు, వల్లమల్ల ప్రకాష్, సముద్రాల రాంబాబు, ఐతరాజు వెంకటేశ్వర్లు, సిద్దుల హుస్సేన్, రఫీ, రాంచందర్, రవి, సుబానీ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## వరదల పట్ల అప్రమత్తంగా ఉండండి

**-ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**చర్ల ప్రభాతవార్త:**



వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. శుక్రవారం చర్ల మండలంలో తేగడ సుబ్బంపేట వరద ప్రభావిత గ్రామాలలో ఆయన పర్యటించారు. గోదావరి ప్రస్తుతానికి తగ్గుముఖం పట్టింది. వర్షాకాల సీజన్ కాబట్టి గోదావరికి వరదలు ఎప్పుడైన రావచ్చని అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసిల్దార్ భరణిబాబు, బీఆర్ఎస్ నాయకులు బోదెబోయిన బుచ్చయ్య, సోయం రాజారావు, సర్పంచ్ కాపుల కృష్ణ, కాకి అనీల్, దొడ్డి తాతారావు, సీతా పతిరాజు, పొలిన రామచంద్రరావు, కోటేరు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# మణిపుర్ మారణహోమం బాధ్యులను కఠినంగా శిక్షించాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, , ప్రభాతవార్త

మణిపుర్ రాష్ట్రంలో జరుగుతున్న మారణహోమం, ధౌర్జన్యకాండకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ గిరిజన సామాజిక చైతన్యవేధిక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం దళిత, గిరిజన, విద్యార్థి, ప్రజాసంఘాల నాయకులతో కలిసి స్థానిక అంబేద్కర్‌సెంటర్‌లో తీవ్రంగా ఖండించారు. మణిపుర్ రాష్ట్రంలో గత 79రోజులుగా మొయిలి తెగకు చెందిన ముఖ్యమంత్రి అనుచరులు కుకి తేగపై మారణహోమం, ధౌర్జన్యాలకు పాల్పడుతూ వంద లాది మంది గిరిజనులను చంపుతుంటే అక్కడి ప్రభుత్వం గాని, కేంద్రప్రభుత్వం గాని పట్టించుకోక ^పోవడం దారుణమన్నారు. మహిళలను వివస్త్రను చేసి దాడిచేయడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే అన్నారు. దేశ సమగ్రతను కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వాలు రెండు నెలలుగా ఇంటర్‌నెట్ బంద్‌చేసి అక్కడ చేస్తున్న దౌర్జన్యకాండను బయటకు రాకుండా చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. వెంటనే దాడులను అరికట్టి గిరిజనులకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ గుగ్గిళ్ళ పీరయ్య, కెవిపిఎస్ దుడ్డెల రాంమూర్తి, ఎల్‌హెచ్‌పిఎస్ భీమానాయక్, సమాజ్‌వాదిపార్టీ అడ్వకేట్ కొప్పుల రమేష్, వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీను, డిబిఎస్ఎఫ్ పొలెపాక వెంకన్న, స్వేచ్ఛ జెఎసి రషీద్, భూక్య శ్రీను, మంగిలాల్, శివాజి తదితరులు పాల్గొన్నారు.

# జోరువానలో ఎమ్మెల్యే రెడ్యా ప్రచారం



**-పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం**

**-జర్నలిస్టులకు 20ఇళ్లు మంజూరు**

కురవి, జూలై21, ప్రభాతవార్త

గత ఐదు రోజులుగా జోరువానలో ఏడుపదుల వయసు దాటిన డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రచారాన్ని కొనసాగించారు. ఏ తండాకు వెళ్లిన గిరిజన ప్రజలు నృత్యాలతో స్వాగతాలు పలుకుతున్నారు. కురవి మండల శివారు తండాలైన తులిస్యతండా, బోడతండా, బీమ్యతండా, ఉమ్లతండా, భద్రుతండా, లచ్చిరాంతండా, బానోత్‌తండా, లింగ్యతండా, మూడుగుడిసెల తండా, రేకులతండా, రామచంద్రాపురం, కురవి మండలకేంద్రంలో రెడ్యా ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయా తండాల్లో నృత్యాలతో తండా గిరిజనులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలతో పాటు మండలకేంద్రంలో జరిగిన ముగింపు సమావేశంలో ఎమ్మెల్యే రెడ్యా మాట్లాడారు. మండలకేంద్రంలో జర్నలిస్టులు కొంతమందికే గతంలో ఇళ్లు మంజూరు చేశారని మరికొంతమందికి ఇళ్లు మంజూరు చేయాలని రెడ్యానాయక్‌కు వినతిపత్రం అందజేయగా వెంటనే స్పందించి 20మందికి ఇళ్లు మంజూరు చేశారు. అయితే మంజూరు చేసిన ఇళ్లలో గతంలో జర్నలిస్టులకు ఎక్కడైతే ఇచ్చారో అక్కడే స్థలాన్ని కేటాయించి ఇళ్లు కట్టించి ఇవ్వాలని జర్నలిస్టులు కోరారు. మండలంలోని శివారు తండాల్లో జిపి భవనానికి రూ.20లక్షలు, కురవి నుండి మొగిలిచెర్లకు రూ.కోటితో బిటిడబుల్‌రోడ్డు, లింగ్యతండా శివారు తండాలను కలుపుతు రూ.50లక్షలతో సిసిరోడ్డు, రూ.కోటితో రింగ్‌రోడ్డు, మండలకేంద్రంలో రూ.50లక్షలతో సిసిరోడ్ల ప్రారంభోత్సవం, జర్నలిస్టులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేశారు. తాను చేసిన అభివృద్ధి ఏ నియోజకవర్గంలో ఎవరు చేయలేదని, ప్రతి తండాకు బిటిరోడ్డు సౌకర్యం కల్పించిన ఘనత తనదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతుపద్మావతిరవినాయక్, బజ్జూరి ఉమాపిచ్చిరెడ్డి, తోట లాలయ్య, సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహారావు, మూడు శ్రీనుజ్యోతి, ఎంపిటిసి చిన్నం భాస్కర్, ఎంపిడివో సరస్వతి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లిఖార్జునఖర్గే జన్మదిన వేడుకలు



మహబూబాబాద్, జూలై21, ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలో శుక్రవారం ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గె జన్మదిన వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏఐసిసి ఆదివాసి వైస్‌చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. ఒక దళితజాతికి చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించిన ఖర్గేకు అత్యున్నత పదవి అయిన ఏఐసిసి అధ్యక్షులుగా నియమించడం కాంగ్రెస్‌పార్టీకి, దళితజాతికి గర్వకారణం అన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మూడు రాష్ట్రాలలో బిసి ముఖ్యమంత్రిని చేయడం ఒక్క కాంగ్రెస్‌పార్టీకే సాధ్యమన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే దళిత, గిరిజన, ఎస్సి, ఎస్టి వర్గాలకు రాజ్యాధికారం దక్కుతుందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి పద్మజవెంకటేశ్వర్లు, ఎస్టిసెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకట్‌నాయక్, ఒబిసి పట్టణ అధ్యక్షుడు లింగాల వీరభద్రం, మాజీ పట్టణ అధ్యక్షుడు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, తిప్పర్తి శ్రీధర్, ప్రసాద్‌నాయక్, సీతారాములు, శంకర్‌నాయక్, నరేష్‌నాయక్, బాలాజీ, శివయాదవ్, చారి, యుగందర్‌రెడ్డి, శ్రీనునాయక్, యాకుబ్‌పాషా, విజయలక్ష్మి, దుర్గేష్, సతీష్ పాల్గొన్నారు.

### ఘనంగా ఖర్గే జన్మదిన వేడుకలు



కురవి, జూలై21, ప్రభాతవార్త

ఆల్‌ఇండియా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో కేట్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ అన్నివర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ విజయం సాదించడంలో కీలకపాత్ర పోషించాడన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ రాజేంద్రకుమార్, వీరన్న, లక్ష్మయ్య, కత్తి వెంకన్న, వీరభద్రం, చిన్నం గణేష్, ఆనందం, వీరనన, శ్రీను, చిన్న, బాలాజీనాయక్, లింగన్ననాయక్, శ్రీనునాయక్, నర్సయ్య, వీరయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, జులై21 ప్రభాతవార్త:

వైద్యరంగంలో విప్లవాత్మకంగా మార్పులు తెస్తు ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధియే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందని అందుకుగాను ప్రభుత్వ మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సూపరిండెంట్ డాక్టర్ వెంకట్రాములు అన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ క్యాంపు సందర్బంగా శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్‌ను ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని వైద్యలతో కలిసి ప్రారంభించారు. వైద్యులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ప్రక్రీయను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకొని ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ వైదేహి, డాక్టర్ టి.రాజేష్, డాక్టర్ రమేష్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, డాక్టర్ హన్మంతు, డాక్టర్ వినిల్‌రెడ్డి, డాక్టర్ సూర్యకుమారి, డాక్టర్ అర్జున్, వైద్యసిబ్బంది, తదితరులున్నారు.

## మణిపూర్ ఘటన బిజెపి ప్రభుత్వ వైఫల్యమే

గార్ల, జులై21 ప్రభాతవార్త:

మణిపూర్‌లో ఘటన జరిగి మూడు నెలలు కావస్తున్నా దోషులను శిక్షించకపోవడం బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని కాంగ్రేస్‌పార్టి నియోజకవర్గ నాయకురాలు, గుండెబోయిన నాగమణి అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో కుకి గిరిజన మహిళను నగ్నంగా ఊరేగింపు సంఘటన జరిగి 3నెలలుగాఅల్లర్లు జరుగుతున్నా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ కనుసన్నల్లోనే జరిగిందని ఆరోపించారు. ఈఘటన యావత్ భారతదేశం సిగ్గుతో తలదించుకోవాలని, భారతమాత ఘోషిస్తుందని ఆమే ఆవేధన వ్యక్తం చేశారు. బిజెపి పార్టి మతాల, కులాల మద్య, ప్రాంతాల మద్య చిచ్చు పెడుతు రాజకీయపబ్బం గడుపుతుందని విమర్శించారు. బిజెపి పాలనలో మైనార్టి, ఎస్సి, ఎస్టి, బడుగు, బలహీన వర్గాల మహిళలకు కనీసరక్షణ లేకుండా పోయిందని దోషులు వెంటనే కఠినంగా శిక్షించాలని ఆమే డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ మహిళలురోజ, అబ్బుమ్మ, శారద, కళ్యాణి, పద్మ, కమలమ్మ, తదితరులున్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

మహబూబాబాద్, జూలై21, ప్రభాతవార్త



పర్యవరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మహబూబాబాద్ జీవితభీమా సంస్థ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఎల్.ఐ.సి సెంట్రల్ కార్యాలయం ముంబాయి ఆదేశాల మేరకు ప్లాంట్ ఏ లైఫ్ పేరుతో మున్సిపాలిటి పరిధిలోని స్థానిక ఎల్.ఐ.సి కార్యాలయం ముందు, రోడ్డుకు ఇరువైపుల కార్యాలయ సిబ్బంది, ఎజెంట్‌లతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్.బి.ఎం కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సెంట్రల్ కార్యాలయం ఆదేశాల మేరకు మొత్తం 8వేల మొక్కలను నాటనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా 21న 200పైగా మొక్కలు నాటామన్నారు. ప్రతి ఒక్కరు నాటిన ప్రతి మొక్కను ఒక్కొక్కరు 5మొక్కల చొప్పున నాటి వాటిని కష్టంతో కాకుండా ఇష్టంతో సంరక్షించాలని సిబ్బందికి, ఎజెంట్‌లకు సూచించారు. అదేవిధంగా చెట్లు మానవాళికి ఎంతగానో దొహదపడుతాయన్నారు. కృత్రిమ గాలి కంటే సహాజసిద్దమైన చెట్ల నుండి వచ్చే గాలి ఆరోగ్యానికి చాలా మంచిదన్నారు. ఒక్క యాపచెట్టు గాలి వంద కూలర్లతో సమానమని అన్నారు. వాటి ద్వారా ఆక్సిజన్, గాలి, నీడ, వర్షాలు రావడానికి ఇవి ఎంతగానో ఉయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగులు రవికుమార్, పరమేశ్వర్, లాల్‌సింగ్, హన్మంతుబాబు, ఉషారాణి, యాకుబ్‌అలీ, ఆనంద్, మంగ్య, శంకర్, రామలింగం, బాలకిషన్ ఎజెంట్‌లు బెల్లంకొండ శ్రీనివాస్, వై.శ్రీరాములు, కొయ్యాడ రామయ్య, సిబ్బంది సమ్మయ్య, దస్తగిరి, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ ఇంద్రధనస్సును పక్కా ప్రణాళికతో పూర్తిచేయాలి



మహబూబాబాద్, జూలై21, ప్రభాతవార్త

మిషన్ ఇంద్రధనస్సును పక్కా ప్రణాళికతో పూర్తిచేయాలని జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆయన ప్రారంభించాడు. ఈ శిక్షణలో భాగంగా డబ్ల్యూ.హెచ్.ఓ కన్సల్టెంట్ డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ.. మిషన్ ఇంద్రధనస్సు రెండేళ్లలోపు తప్పిపోయిన, వదిలేసిన పిల్లలను, గర్భిణీలను గుర్తించి వారికి వాక్సినేషన్ చేయాలన్నారు. జిల్లాలో సర్వే పూర్తిచేసి ప్రణాళికలు రూపొందించాలని, వందశాతం వ్యాక్సినేషన్ పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్‌కుమార్, డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష, కెవి రాజు, డిపియం రుక్మొద్దిన్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## మణిపుర్ ఘనటకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై21, ప్రభాతవార్త



మణిపుర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి బాధ్యత వహించాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర డిప్యూటి జనరల్ సెక్రటరీ తప్పెట్ల వీరన్న అన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్‌సెంటర్‌లో కామ సంజీవరావు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలోఆయన పాల్గొని మాట్లాడుతూ.. మణిపుర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లు, అరాచకాలు, స్త్రీలపై జరుగుతున్న హత్యలు, మానభంగాలపై రాష్ట్రప్రభుత్వ వైఖరికి నిరసనగా దోషులను వెంటనే శిక్షించి ఉరితీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సామేల్, బాబు, వెంకన్న, నరసింమనాయుడు, రవి, లక్ష్మి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అషుర్ ఖానా మందిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

<u>*ఇనుగుర్తి, జూలై21, ప్రభాతవార్త*</u>

మండలకేంద్రంలో అషుర్‌ఖానా(పీరీల మందిరం) మందిరాన్ని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ శుక్రవారం ప్రారంభించాడు. అనంతరం ముస్లిం మతపెద్దలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లింల అషుర్‌ఖానా పీరీల మందిరాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని అలాగే నిర్మించిన దాత ఎస్ ఎం హుస్సెన్‌ను అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాల్లో పాల్గొనడం అల్లా దీవెనలు సిఎం కేసీఆర్‌పై ఉండాలన్నారు. అలాగే అధిక వర్షాల వలన రెడ్‌అలెర్ట్ ప్రకటించడం జరిగిందని ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలన్నారు. వద్దిరాజు దేవేందర్, శ్రీనుబాబు, పెద్ద వెంకన్న, సతీష్, సర్పంచ్ దార్ల రాంమూర్తి, తహశీల్దారు



ఎండి అబిదలి, పిఏసిఎస్ చైర్మన్ వెంకన్న, జెడ్పిటిసి శ్రీనాథ్‌రెడ్డి, దుర్గేష్, మహేందర్‌రెడ్డి, చంద్రయ్య, శ్రీనివాస్, నాగన్న, మత పెద్దలు ఆశర్వణ ముజావర్లు, యాకుబ్‌పాషా, రహిం, ఇమామ్, మహబూబ్‌పాషా, శ్రీకాంత్, రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు శోభన్, రాములు, హరిచంద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మైనర్‌బాలిక రేప్ కేసులో నిందితుడి అరెస్ట్

<u>*నెల్లికుదురు, జూలై21, ప్రభాతవార్త*</u>



మైనర్‌బాలిక రేప్‌కేసులో నిందితున్ని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు తొర్రూరు సిఐ సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై క్రాంతికిరణ్‌తో కలసి ఆయన మాట్లాడుతూ.. మండలంలోని తారాసింగ్‌బావి తండాకు చెందిన ఒ వ్యక్తి ఇదే మండలంలోని ఒతండాకు చెందిన మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి నిర్మానుశ్యప్రాంతానికి తీసుకెళ్లి హత్యచారానికి పాల్పడ్డాడన్నారు. అనంతరం బాలికను ఇనుగుర్తి సమీపంలోని దేవాలయంలో వదిలేసి వెళ్లగా బాలిక బందువులు గమనించి కుటుంబ సభ్యులకు తెలుపగా చికిత్స నిమిత్తం వారు ఆసుపత్రికి తరలించారు. బాధితులు ఇద్దరు కూడా హైద్రాబాద్‌లో ఉంటూ గిరిజనుల ఆరాద్య పర్వదినమైన సీతల పండుగ సందర్భంగా మండలానికి వచ్చినట్లు తెలిపారు. బాలిక తల్లిదండ్రుల పిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి ప్రభుత్వం

<u>*నర్సింహులపేట, జూలై21, ప్రభాతవార్త*</u>



బిజెపి పాలిత మణిపుర్ రాష్ట్రంలో ఆదివాసి గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ అధ్యక్ష, కార్యదర్శులు కురంది సురేష్, మందుల యాకుబ్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత మూడు నెలలుగా మణిపుర్‌లో మత విద్వేషాలు రెచ్చగొట్టి పదులసంఖ్యలో ప్రాణాలు బలవడానికి కారణమైన దుండగులను శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించాలి

<u>*తొర్రూరు రూరల్, జూలై21, ప్రభాతవార్త*</u>

గ్రామపంచాయతీ కార్మికులను ఉద్యోగులుగా గుర్తించి వారికి ఉద్యోగభద్రత కల్పించాలని తెలంగాణ కార్మిక సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేర్పుల వెంకటసాయిలు, జిల్లా అధ్యక్షుడు చింతల యాకయ్యలు అన్నారు. శుక్రవారం దీక్షాశిభిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలను గ్రామపంచాయతీ సిబ్బంది విజయవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండడంలో వారి పాత్ర కీలకం అన్నారు. కార్మికుల్లో 80శాతం దళిత, అట్టడుగు వర్గాలకు చెందిన వారే అని, 11వ పీఆర్‌సిని పంచాయతీ సిబ్బందికి వర్తింపజేసి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండ్ర వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి సిలమల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పంచాయతీ కార్మికుల వినతి

<u>*ములకలపల్లి, జూలై 21 ప్రభాతవార్త :*</u>

ములకలపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘం జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన పంచాయతీ కార్మికుల సమ్మె 16వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా శుక్రవారం సమ్మె శిబిరం నుంచి పంచాయతీ కార్మిక సంఘ నేతలు, కార్మికులు తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు తమ సమస్యలు పరిష్కరించాలని వినూత్న రీతిలో వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు అవులూరి రాంబాబు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పంచాయతీల్లో చాలీచాలని వేతనాలకు పనిచేస్తూ పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో సమస్యలు తీరుతాయని ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులకు న్యాయం జరగలేదని, వెంటనే తమ సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంటా శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు బైటి అశోక్, దొంతు సత్యం, గద్దల మహేష్, కె.సాయిరత్న, మేకల రమేష్, రామ్‌సురేష్, రాజ్‌కుమార్, సతీష్, రామకృష్ణ, శంకర్, బొబ్బిలి, బాబూరావు, శనగాని వెంకన్న, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

<u>*ములకలపల్లి, జూలై 21 ప్రభాతవార్త :*</u>

ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని మూకమామిడి పంచాయతీ గుట్టగూడెంలో శుక్రవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మూకమామిడి పంచాయతీ గుట్టగూడెం గ్రామానికి చెందిన సవలం రామకృష్ణ(35) మూకమామిడిలోని పొలంలో విత్తనాలు చల్లి ట్రాక్టర్‌తో తిరిగి వస్తుండగా ఒక్కసారిగా ట్రాక్టర్ తిరగబడటంతో గిరిజన రైతు రామకృష్ణ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య నాగలక్ష్మి, ఒక కుమార్తె ఉన్నారు. సంఘటనకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## రోగులకు పండ్ల పంపిణీ

<u>*కొత్తగూడెం ప్రభాతవార్త :*</u>

నేషన్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జాతీయ చైర్మన్ మహమ్మద్ మొహినుద్దీన్ పుట్టిన రోజును పురస్కరించుకుని శుక్రవారం కొత్తగూడెం ఏరియా ఆస్పత్రిలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త శోభన్ బాబు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ..చైర్మన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ కనక లక్ష్మి, ఆర్గనైజేషన్ సభ్యులు సరస్వతీ, ఎంజీ సురేష్, వీరన్న, రాజకుమార్, రామకృష్ణ, అస్లాం శివ ప్రసాద్, రోజా, పాల్గొన్నారు.

## మసీద్‌లో శ్రమదానం

<u>*కొత్తగూడెం ప్రభాతవార్త:*</u>

రుద్రంపూర్ మసీద్ ఎ క్యూబా మసీదులో శ్రమదానం చేసి పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శ్రమదానంతో కొన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని అన్నారు. మసీదులో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి దోమలకు, విషసర్పాలకు ఆవాసాలుగా ఉండటంతో వాటిని తొలగించడం జరిగిందని వారు అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్య వంతులుగా ఉండోచ్చని తెలిపారు. సర్పంచ్ గుమ్మడి సాగర్, టీబీజీకేఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ రజాక్, అబ్దుల్ బాసీద్, మౌలాన రహిమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## మాణిపుర్ ఘటన బాధ్యులపై చర్యలేవి

**-మాజీ జెడ్పిటిసి హెచ్.వెంకటేశ్వర్లు**

<u>*నెల్లికుదురు, జూలై21, ప్రభాతవార్త*</u>



మణిపుర్ ఘటన బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో కేంద్రప్రభుత్వం విఫలం చెందిందని ఆ ఘటన దేశానికి సిగ్గుచేటని మాజీ జెడ్పిటిసి హెచ్.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మణిపుర్‌లో మహిళల నగ్న ఊరేగింపుపై ప్రధాని మోడికి చిత్తశుద్ధి ఉంటే ముందుగా అక్కడి ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలన్నారు. ఇలాంటి అమానుష ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మౌనేందర్, ఆర్.యాకన్న, కొమురయ్య, పూర్ణచందర్, యాకయ్య, అరుణ్‌కుమార్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి నిధులతో దేశంలో తగ్గిన పేదరికం

<u>*నర్సింహులపేట, జూలై21, ప్రభాతవార్త*</u>



మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం అమలు ద్వారా కేంద్రం ఇచ్చే నిదులతో రాష్ట్రంలో పేదరికం తగ్గిందని బాజాపా రాష్ట్ర నాయకుడు అన్నవజ్జుల సూర్యప్రకాష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. దేశంలో 41.5కోట్లమంది పేదరికం నుండి బయటపడ్డారని ఐక్యరాజ్యసమితి తన నివేదికలో పెర్కొనట్లు తెలిపారు. 2005-06లో 51.5శాతం ఉన్న పేదరికం 2019-21నాటికి 16.4శాతానికి తగ్గిందని అన్నారు. ఈ రోజు ప్రపంచమంతా భారత్‌వైపు చూస్తుందని రానున్న రోజుల్లో ప్రపంచంలో భారతదేశ అభివృద్ధి సంపద పరిపాలనలో అగ్రస్థానంలో ఉంటుందని అభిప్రాయపడ్డారు. కేంద్రహోంశాఖ సహాయ మంత్రి, భాజాప నేత కిషన్‌రెడ్డిని రాష్ట్ర పోలీసులు అడ్డుకోవడం సరికాదన్నారు. రాబోయే ఎన్నికల్లో భాజపా జెండా ఎగురవేడయం ఖాయం అని అన్నారు.

# పంచాయతి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**గంగారం, జూలై 21, ప్రభాతవార్త**

గ్రామపంచాయతి ఉద్యోగులు, కార్మికులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని గంగారం ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు డిమాండ్ చేసారు. గంగారం మండల కేంద్రంలో పంచాయతి ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని శుక్రవారం ఎంపిపి సందర్శించి వారి సమ్మెకు పూర్తి మద్దతు, సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతి ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నదని, ఇది సరైంది కాదన్నారు. సమ్మెబాట పట్టిన కార్మికుల పక్షాన సంఘాల జెఎసి నాయకులను చర్చలకు ఆహ్వానించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. మల్టిపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని అందుకు సంబంధించిన జిఓను ఉపసంహారించుకోవాలన్నారు. యేళ్ల తరబడిగా తక్కువ వేతనాలతో పంచాయతి కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్నారన్నారు. కనీస వెతనాలు అమలు చేసి ఆదుకోవాలని కోరారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచిన



పంచాయతి కార్మికులను విస్మరించడం తగదన్నారు. వీరి సమ్మె వల్ల గ్రామాల్లో పనులు పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కారిృకుల సమ్మెకు కాంగ్రెస్పార్టీ పూర్తి మద్దతుగా నిలబడుతుం దన్నారు. ఎంపిపి వెంట కాం గ్రెస్పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## ఎమ్మెల్యే సీతక్కను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**గంగారం, జూలై 21, ప్రభాతవార్త**

అమెరికాలో జరిగిన తానా సభల్లో పాల్గొని తిరిగొచ్చిన ఎఐసిసి మహిళ కార్యాదర్శి, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్కను శుక్రవారం గంగారం మండల కాంగ్రెస్నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సన్మానించారు. తానా సభల్లో పాల్గొని విజయవంతంగా అమెరికా యాత్ర ముగించుకొని రావడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ పెనక పురుషోత్తం, ఎంపిపి సువర్ణపాక సరోజన, జెడ్పీటీసి ఈసం రమసురేష్, కిసాన్సెల్ అధ్యక్షుడు ధనసరి సారయ్య, ఎటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సువర్ణపాక జగ్గారావు, యూత్ కార్యదర్శి ఈసం అశోక్ పాల్గొన్నారు.

# కేసముద్రం పిఎస్లో బ్లూకోట్ సేవలు



**కేసముద్రం, జూలై 21, ప్రభతవార్త**

కేసముద్రం పోలీస్స్టేషన్లో నూతనంగా అమలు చేస్తున్న బ్లూకోట్ సేవలను ఎస్ఐ తిరుపతి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నా వెంటనే సమాచారం అందించాలన్నారు. సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి బూ ్లకోట్ ఆధ్వర్యంలో పోలీసులు చేరుకుంటారన్నారు. వర్షం పడుతున్నా కూడా పోలీసులు నేరం జరిగిన ప్రాంతాలకు చేరుకోవడానికి వారు ఉపయోగించే ద్విచక్రవాహ నానికి నూతన పద్దతిలో తగిన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేర సంఘటనలపై 100 నంబర్కు ఫోన్ చేస్తే బ్లూకోట్ బృందం వెంటనే స్పందిస్తుందన్నారు. బ్లూకోట్ బృందంలో హెచ్సి రాఘవరావురాజు సత్యనారాయణ అందుబాటులో ఉంటారని ఎస్ఐ తెలిపారు.

## పరకాల సెగ్మెంట్కు కొత్త అభ్యర్థులు?!

– ప్రధాన పార్టీలో విశ్లేషణలు!

– ఆశావాహులు తీవ్ర ప్రయత్నాలు!

**పరకాల– ప్రభాతవార్త:**

పరకాల సెగ్మెంట్లో కొత్త అభ్యర్తులు తెరమీదకి రానున్నారనే చర్చ తీవ్రంగా కొనసాగుతుంది. ఈ మేరకు ప్రధాన పార్టీల నుంచి టికెట్ ఆశించే నూతన నేతలు తమదైన రీతిలో ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ప్రధాన పార్టీలో అభ్యఇర్థ అవరైతే తాము గెలుస్తామనే విశ్లేషణ కూడా కొనసాగుతున్నట్లు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఓటమి నుంచి ఇప్పటి వరకు పార్టీ కోసం పనిచేస్తున్నామని నమ్మకాన్ని వమ్ము చేయవద్దని గత ఎన్నికలల్లో పరాజితులైన వారు అదిష్టాన వర్గాన్ని ప్రసన్నతం చేసుకోవాలని ఆరాటపడుతున్నారు. అధికార పార్టీగాని, విపక్షాలు కానీ పార్టీలో తమ ఉనికి ప్రతిష్టాపించుకున్న వారు ఈ సారి తమకే టికెట్ ఇవ్వాలని ఆశావాహులు సైతం అదే తరహాలో తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఉన్న నియోజకవర్గ నాయకుడికి అదిష్టానం మధ్య సమన్వయం కుదురుతుందా అనే సంశయంలో ఆ పార్టీ వర్తీయులు ఉన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పరకాల సెగ్మెంట్ తనకే కేటాయించాలని ఒక బడా వ్యాపారవేత్త అదిష్టానానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది. అదే తీరుగా గత పరకాల అసెంబ్లీ ఎన్నికల నుంచి పరాధితులైన నాయకుల్లో బిజెపికి చెందిన నాయకుడు కూడా ఉండగా, మరొకరు సైతం పరకాల సెగ్మెంట్ నుంచి అభ్యర్థిత్వాన్ని అభ్యర్థిస్తున్నట్లు సమాచారం. కాగా అభ్యర్థి ఇదే ప్రాంతానికి చెందిన జిల్లా కేంద్రంలో పేరున్న ఆ వ్యక్తి అని బిజెపి వర్గీయులు గుసగులాడుకుంటున్నారు. ప్రజల్లో గుర్తింపు ఉన్న అభ్యర్థి టికెట్ కేటాయించాలని నిర్ణయం తీసుకునేది పార్టీ అదిష్టానమని కార్యకర్తలు, నాయకులు చర్చించుకుంటున్నారు.

## జీపీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ప్రభుత్వం జీఓ50ని రద్దు చేయాలి. ఎంపెల్లి వీరస్వామి.

**మంగపేట జూలై21, ప్రభాతవార్త**

మంగపేట మండల కేంద్రంలో గత 16రోజులుగా ఆంధోళన చేస్తున్న గ్రామ పంచాయితీ సిబ్బందిని బీఎస్పీ మండల అధ్యక్షులు ఉర్లగొండ మురళీగౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల నర్సింహారావు మండల కేంద్రంలోని ఎంపీడిఓ కార్యాలయం ఆవరణలో గత 16రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులకు బీఎస్పీ పార్టీ తరుపున శుక్రవారం వారిని కలిసి మద్దతు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీఎస్పీ ములుగు అసెంబ్లీ ప్రెసిడెంట్ ఎంపెల్లి వీరస్వామి మాట్లాడుతూ గత 16రోజులుగా గ్రామ పంచాయితీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించు కోవడం లేదని ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా ఉందని ఆయన అన్నారు. జీపీ ఉధ్యోగుల న్యాయమైన జీపీ ఉధ్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కంచ కుంటే బిఎస్పీ ముఖ్యమంత్రి అభ్యర్థి, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ న్యాయకత్వంలో తెలంగాణా వ్యాప్తంగా ఆంధోళన కార్యక్రమాలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సతీష్, నర్సింహారావు, భాను తదితరులు పాల్గోన్నారు.

## రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులకు సన్మానం



**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 21 ప్రభాతవార్త :**

రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ స్థాపించిన రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్ మహిళా విభాగం అధ్యక్షులు సరిగొమ్ముల స్నేహలతను ప్రొ.గాదె సమ్మయ్య తన ఛాంబర్లో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరు అంబేద్కర్ పూలే ఆశయ సాధనకొరకై చిత్తశుద్ధితో పనిచేయాలని అదేవిధంగా అంబేద్కర్ ఆశయ సాధనకోసం పనిచేయాలని సమత, మమత, ప్రజ్ఞ,స్వేచ్ఛ, సమానత్వం కొరకు విద్యార్థులందరు పాటుపడాలని అన్నారు. కేయుకు విచ్చేసిన రిపబ్లిక్పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులను ప్రొ.గాదెసమ్మయ్య మెమెంటో ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వినయ్, అరవింద్, లికిత్, వినాయక్, వంశీ సిద్ధార్థ్, చంటివిరేశ్, సందీప్, రాజు, శ్యామ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశంతలదించుకునే విధంగా మణిపూర్ఘటన

**ప్రభాతవార్త– హన్మకొండ:**




దేశం తలదించుకునే విధంగా చోటు చేసుకున్న మణిపూర్ఘటన ఉందని ఆదివాసి గిరిజన మహిళపై హత్యాచారాలు హత్యలను ఖండించాల ని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. శుక్రవారం హనుమకొండ సిపిఐ కార్యాలయంలో ప్రపంజ ఆదివాసుల గిరిజన దినోత్సవం సందర్భంగా మాలోతు శంకర్నాయక్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి హాజరై మాట్లాడుతూ మణిపూర్ ఘటన ఆదివాసీ గిరిజన మహిళలను అపహరించి మైతేయు గిరిజనేతరులు, సామూహికంగా... నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి హత్య చేయడం, దేశం సభ్య సమాజం తలదించుకునేలా ఘటన జరిగిందని, నేరం చేసిన వారిన కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, మునగాల బిక్షపతి లావుడియా రమాదేవి, కేతావత్ రాములు, భూక్య స్వరూప, లకావత్ లక్ష్మి, దేవరాజుల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాయిని జన్మదిన వేడుకలు

**ప్రభాతవార్త– హన్మకొండ:**

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్రెడ్డి పుట్టిన రోజు వేడుకలను వివిధ డివిజన్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్రెడ్డి హన్మకొండ 53వ, డివిజన్ 30, 31, 57వ డివిజన్లలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమాల్లో పాల్గొని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా 30వ డివిజన్కు చెందిన పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## పోచమ్మతల్లికి ప్రత్యేక పూజలు



**గూడూరు, జూలై 21, ప్రభాతవార్త**

గూడూరులోని సనాతన శివాలయానికి అనుబంధంగా నూతనంగా నిర్మించిన బద్ది పోచమ్మతల్లి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసారంభం తర్వాత వచ్చిన తొలి శుక్రవారాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అమ్మవారి భక్తులు పలువురు ఆలయానికి చేరుకొని పోచమ్మతల్లిని దరి ్శంచుకొని పాలకాయలు సమరి ్పంచి మొక్కుకున్నారు. ఆలయ అర్చకుడు భానుప్రకాష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం ఆసాంతం ప్రతి శు క్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఆలయ కమిటి నిర్ణయించినట్లు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## యాదవమహాసభ మండల అధ్యక్షుడిగా మల్లేష్

**గూడూరు, జూలై 21, ప్రభాతవార్త**



తెలంగాణ యాదవమహాసభ మండల అధ్యక్షుడిగా మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన గుండె బోయిన మల్లే ష్యాదవ్ నియామక మయ్యారు. ఈమేరకు శుక్రవారం ఆ గ్రామంలో నిర్వ హించిన సమావేశంలో జిల్లాశాఖ అధ్యక్షుడు సూ త్రపు రాజుయాదవ్ ఈ నియామకాన్ని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా జక్కుల మురళి యాదవ్ను నియమించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాజు మాట్లాడుతూ యాదవులంతా ఐకమత్యంగా ఉండాలన్నారు. యాదవుల అభివృద్ధి పట్ల పాలకులు దృష్టి సారించడం లేదన్నారు. సంఘ అభివృద్ధిలో యాదవులందరు భాగస్వాములు కావాలన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు నేతుల వెంకన్న, జిల్లా కార్యదర్శి బాబురావు, వర్కింగ్ ప్రసిడెంట్ పోతుల దిలీప్, కోడి సుధాకర్, బత్తులయాకయ్య పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు.. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

వారం రోజులుగా కరుస్తున్న వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శుక్రవారం జిల్లాలోని మండలపరిషత్ అభివృద్ధి అధికారులు, తహసీలార్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, అర్ అండ్ బి, ఇరిగేషన్ సంబంధిత అధికారులు, అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, రోహిత్‌సింగ్‌లతో కలిసి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జిల్లాలోని రిజర్వాయర్లు, చెరువులు, కెనాల్లు, కుంటల వద్ద నీటి ప్రవాహం ద్వారా ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ముందస్తు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు నీటి తాకిడి యొక్క వివరాలు నమోదు చేసుకుని ఎలాంటి ఇబ్బందులు రాకుండా సిద్ధంగా ఉండాలన్నారు. శిథిలావస్థలో ఉన్న రహదారులు, బ్రిడ్జిలు, భవనాలను గుర్తించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున గ్రామపంచాయతీ సిబ్బంది ప్రతీ ఇంటింటికి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి గ్రామాల్లో ప్లాస్టిక్ డబ్బాలు, నీటి నిల్వలు, గుంతల వద్దనీటిని తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, దోమలు, ఈగలు రాకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని ప్రతీ రోజు ఉదయం గ్రామపంచాయతీలో ఉన్న మైక్‌సెట్‌ల ద్వారా సీజనల్ వ్యాధుల నివారణ చర్యలపై ప్రచారం నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, కమ్యునిటి హెల్త్‌సెంటర్స్, సబ్‌సెంటర్స్‌లలో డాక్టర్స్ ఓపీ తరువాత గ్రామాలను సందర్శించాలని, ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించి అంటువ్యాధులు ప్రబలకుండా ఉండే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని వైద్యసిబ్బంది ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అగ్నిమాపక సిబ్బంది జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా సిద్దంగా ఉండాలని తెలిపారు. ఇప్పటికే కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్‌రూమ్, విద్యుత్ సమస్యల కోసం విద్యుత్‌శాఖ వారు కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు ఎలాంటి అవసరాలకైనా ఈ కంట్రోల్ రూమ్‌లలో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, ఎంపీలోలు, గ్రామ కార్యదర్శిలు, పోలీస్, గ్రామస్థాయిలో పనిచేసే ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి సమన్వయంతో కలిసి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఆయన ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాలో పాక్షికంగా 11రహదారులు, ఒక చెరువు, 12ఇండ్లు దెబ్బతిన్నాయని, జంతునష్టం ఒకటి జరిగిందని, 18చోట్ల విద్యుత్ సమస్యలు ఏర్పడ్డాయని, గోపిరాజుపల్లి-కేసిరెడ్డిపల్లి, ఎర్రగొల్లపహాడ్-పెద్దతండా, ఎర్రగొల్లపహాడ్-హనుమంతాపూర్ రోడ్లను నిలిపివేయడం జరిగిందని, గానుగుపహాడ్ వద్ద బ్రిడ్జి నిర్మాణంలో ఉన్నందున వారి మళ్లించడం జరిగిందని అడవికేశ్వాపూర్-వెంకిర్యాల వద్ద కెనాల్‌కు అధిక ప్రవాహం వచ్చి సమస్యలు ఏర్పడ్డాయని నర్మెట మండలంలో రెండు చోట్ల, తరిగొప్పుల మండలంలో మూడుచోట్ల బచ్చన్నపేట మండలంలో మూడుచోట్ల, రఘునాథపల్లి మండలంలో మూడుచోట్ల రహదారులు మళ్లించడం, నిలిపివేయడం జరిగిందని, ఈ సమస్యలకు వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీచేసి నివారణ చర్యలు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ఇరిగేషన్ సర్కిల్ పరిధిలో ఏడు రిజర్వాయర్లు ఉన్నాయని అందులో ఇప్పటివరకు గండిరామారం రిజర్వాయర్ 92.73, బొమ్మకూరు రిజర్వాయర్ 54.44చీటకోడూరు రిజర్వాయర్ 99.91, నవాబుపేట రిజర్వాయర్ 17.69, ఆర్‌ఎస్ ఘన్‌పూర్ రిజర్వాయర్ 53.06, అశ్వరావుపల్లి రిజర్వాయర్ 25.95, మైలారం రిజర్వాయర్‌కు 54.90టీఎంసీల నీటిమట్టం వచ్చాయని, ముందస్తు చర్యల్లో భాగంగా గండిరామారం రిజర్వాయర్ నుంచి రెండుగేట్ల ద్వారా వంద క్యూసెక్కుల నీటిని, చీటకోడూరు రిజర్వాయర్‌నుంచి రెండుగేట్ల ద్వారా రెండువందల యాభై క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు.



# సామాన్యులకు సమన్యాయం జరగాలి

### తప్పుడు కేసులు నమోదు చేస్తే కఠిన చర్యలు
### న్యాయ విచారణ పారదర్శకంగా ఉండాలి
### వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్



**వరంగల్ క్రైం జూలై21 ప్రభాతవార్త:**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు స్టేషన్ స్థాయిలోనే న్యాయం చేయాలని వరంగల్ పోలీస్ కమీషనర్ అధికారులకు సూచించారు. శుక్రవారం పోలీస్ కమీషనరేట్ అర్ధ సంవత్సర నేర సమీవేశాన్ని కేయుసి సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. డీసీపీలు, అదనపు డీసీపీ లు, ఏసీపీ లు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు, సబ్ ఎన్స్పెక్టర్లు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు తీసుకునే ప్రతి చర్య బాధితులకు న్యాయం జరిగే విధంగా ఉండాలని, పారదర్శకంగా పనిచేస్తూ, బాధ్యతతో విధులు నిర్వర్తించాలన్నారు. తప్పు చేస్తే చర్యలు తప్పవని, భూ తగాదా కేసులో ఎస్.ఓ.పి.అనుసరించాలని హద్దులు దాటి ప్రవర్తించవద్దని, తప్పుడు కేసులు నమోదు చేయద్దని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల సానుభూతితో వ్యవహరించవద్దని, నేరాల నియంత్రణ కోసం విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడియిజంతో పాలు చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే వ్యక్తుల దినచర్యలను గమనించాలని, డిసిపి స్థాయి అధికారుల నుండి ఎస్.ఐ స్థాయి పోలీస్ అధ్వర్యంలో ఆకస్మిక వాహన తనిఖీలతో పాటు కార్డన్ సర్చ్ లను నిర్వహించాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జిలు, వసతి గృహాలు (హస్టల్స్) నిర్వహషపై స్థానిక పోలీసుల పర్యవేక్షణ ఉంచాలాన్నారు. పోలీస్ సేటషన్లో చేసే ప్రతి ఫిర్యాదుపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. అనంతరం గత ఆరు మాసాల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ జరిగిన నేరాలు, వాటి గణాంకాలు, నమోదైన కేసుల ప్రస్తుత స్థితిగతులతో పాటు నేరస్తుల అరస్టు, దర్యాప్తు తీరుతెన్నులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుపుకున్నారు. ఈ సమావేశంలో డిసిపిలు మురళీధర్, కరుణాకర్, సీతారాం, బారీ, పుష్పా ట్రైనీ ఐ.పి.ఎస్ అంకితతో పాటు ఇతర పోలీస్ అదికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

**ప్రభాతవార్త- హన్మకొండ:**

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు. శుక్రవారం బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషాతో కలిసి హనుమకొండ పరిధిలోని వడ్డెపెల్లిలోని ఔట్‌ప్లో ఏరియా, రెసిడెన్సి స్కూల్(సమ్మయ్యనగర్) సమీపంలో గల బ్రిడ్జ్ వద్ద ప్రవాహ తీవ్రతను రాజాజీనగర్ వద్ద నీటి ప్రవాహాన్ని నయీమ్‌నగర్ నాలాను, కొత్తూరు సమీపంలో గల బ్రిడ్జి, కాకాజీ కాలనీ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ హన్మకొండ జిల్లా భారీ వర్షాల నేపథ్యంలో నగరాన్ని రెడ్ అలర్ట్ ప్రకటించడం జరిగిందని, ప్రస్తుతం ఆరెంజ్ అలర్ట్‌లోకి రావడం జరిగిందని స్మార్ట్ సిటీలో భాగంగా కొనసాగుతున్న స్ట్రోం వాటర్ డ్రైన్‌లు నిర్మించడం జరిగిందని, రెండు నెలలను అలెర్ట్‌గా ఉండాల్సిన అవడం ఉందని, ప్యాచ్ వర్క్‌లతో పాటు అవసరమున్న పనులను కొనసాగుతున్న పనులను పరిశీలించుటకు ఈ వర్షాకాల సీజన్‌లో ఉన్నతాధికారులు సిబ్బందితో కలిసి ఇట్టి పనులు పూర్తి చేసి మాన్ నూన్ సీజన్‌లో సమయం ప్రకారం రక్షణ చర్యలు చేపట్టడం, విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది, డిఆర్‌ఎఫ్‌టీమ్‌లను అందుబాటులో ఉంచడం జరిగిందని, 2020 ఫ్లడ్స్ కమిటీ ప్లాన్ ప్రకారం స్మార్ట్ సిటీ, ఇతర పథకాల క్రింద నగరంలో పలు పనులు చేపట్టడం జరిగిందని, వేసవి కాలం నుండే ముందస్తు చర్యల్లో భాగంగా డీసిల్టింగ్, ప్యాచ్ వర్క్ పనులు మే నెలలోపు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్, రవీందర్‌యాదవ్, సీఎంహెచ్‌వో డా.రాజేష్, సిటి ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధశరెడ్డి, డిఎఫ్‌వో శంకర్‌లింగం, డిసిపి ప్రకాష్‌రెడ్డి, ఈఈ రాజయ్య, సంజయ్, కుమార్, డిఈలు రవికుమార్, సంతోష్లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

### ఓటర్ జాబితాను పారదర్శకంగా తయారు చేయండి
### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ఏటూర్‌నాగారం, జూలై 21, ప్రభాతవార్త:**

ఓటర్ జాబితాను పారదర్శకంగా తయారు చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నమోదైన ఓటర్ జాబితాను, ఎలక్షన్‌కు సంబంధించిన ఓటరు సవరణ, తొలగింపుల ప్రక్రియను ఫామ్ 6,7,8 లను పరిశీలిరచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వేద్వారా ఓటర్ జాబితాను నిర్ధారించాలని, గరుడ (బిఎల్‌ఓ) యాప్‌లో వివరాల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలని, పోలింగ్ కేంద్రాలను సందర్శించి సౌకర్యాలను చూసుకోవాలని, ఏమైనా ఉంటే సమకూర్చుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటర్‌గా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీరస్వామి, డిప్యూటి తహసీల్దార్ నితీష్‌కుమార్, ఆర్‌ఐ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బూత్‌లెవల్ అధికారులదే కీలక పాత్ర కలెక్టర్

### పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్
### కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన జీపీ కార్మికులు

**మంగపేట జూలై21, ప్రభాతవార్త**

బూత్‌లెవల్ అధికారులు శిక్షణను సద్వినియోగం చేసుకుని విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం మంగపేట మండల కేంద్రంలో కలెక్టర్ త్రిపాఠి, ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డితో కలిసి ఎంపీడిఓ కార్యాలయంలో బూత్ స్థాయి అధికారులకు చేపట్టిన శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై సూచనలు, సలహాలు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ త్రిపాఠి మాట్లాడుతూ ఎలక్ట్రోల్ తయారులో బూత్ స్థాయి అధికారులదే కీలక పాత్ర ఉంటుందన్నారు. కొత్తగా ఓటరు జాబితాలో చేరే వారికి ఫారం6, తొలగింపుకు ఫారం7, తప్పుల సవరకు ఫారం8 పత్రాలను ఇవ్వాలని సూచించారు. అర్హులు అయిన అందరికీ ఓట్లు నమోదు చేసుకొనేలా ఓటరు జాబితా ప్రదర్శనకు పెట్టాలని పోలింగ్ కేంద్రాల మార్పుకు సహకరించడం బూత్ స్థాయి అధికారుల భాధ్యత అన్నారు. గరుడా యాప్ నిర్వాహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. సమావేశం అనంతరం బయటకు వస్తున్న క్రమంలో అక్కడే గత 16రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయితీ సిబ్బంది కలెక్టర్‌ను కలిసి తమ డిమాండ్‌లను పరిష్కరించాలని వారి వినతి పత్రాన్ని అందించారు. ఈవిషయాన్ని సీఎస్‌కు తెలియజేయడం జరిగిందని కలెక్టర్ వారికి తెలిపారు. అనంతరం కమలాపురంలో ప్రత్యేకంగా ఆర్‌ఎంసీ స్కూల్ వద్ద ఎర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గత అనుభవాలను అధికారులు దృష్టిలో ఉంచుకుని మంగపేట మండలంలో ఉన్న లోతట్టు ప్రాంతాలను గుర్తించి అక్కడి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అధికారులు సిద్దంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి తుల రవి, తహశీల్ధార్ ఎంపెల్లి శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీనివాస్ , డిప్యూటీ తహశీల్ధార్ మల్లేశ్వరరావు, ఆర్‌ఐ కుమారస్వామి, బూత్ లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

